



# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

గురువారం,
అక్టోబరు 27, 2022

సంపుటి : 10 | సంచిక :14 | రంగారెడ్డి | ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ | పేజీలు 8 | వెల 4/-


## మునుగోడు ప్రచార సరళిని ప్రజలు అర్థం చేసుకోవాలి

### బీజేపీ, టీఆరెస్ అభ్యర్థులు కొత్తవారు కాదు
### ఎందుకు అభివృద్ధి చేయలేకపోయారు
### పిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి



మునుగోడు.వార్త మిర్రర్ : మునుగోడు ఉప ఎన్నికల సందర్భంగా జరుగుతున్న ఎన్నికల ప్రచార సరళిని ప్రజలకు వివరించాల్సిన అవసరం ఉందని టిపిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి అన్నారు బుధవారం మండల పరిధిలోని కొంపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు ప్రస్తుత టిఆర్ఎస్ బిజెపి అభ్యర్థులు నియోజకవర్గానికి కొత్తవారేమీ కాదని వారికి మునుగోడును అభివృద్ధి చేయాలనే ఆలోచన ఉంటే ఈ పరిస్థితి వచ్చేది కాదన్నారు. ఇంకో ఎనిమిదేళ్లయినా డిండి ప్రాజెక్టును పూర్తి చేయలేరని అన్నారు. నియోజకవర్గంలో రోడ్ల పరిస్థితి అధ్వాన్నంగా మారిన పట్టించుకునే నాథుడు కరువయ్యాడని తెలిపారు. గిరిజనుల భూములను సినిమా వాళ్లకు కట్టబెట్టాలని కేటీఆర్ చూస్తున్నారని ఆరోపించారు. గిరిజనులను అనాథలను చేయాలనే కుట్ర జరుగుతోందని దానిని గిరిజనులు తిప్పి కొట్టాలని సూచించారు సమస్యలు చర్చకు రాకుండా బీజేపీ, టీఆరెస్ లు గందరగోళం సృష్టిస్తున్నాయి అని పేర్కొన్నారు చదువు కోవాల్సిన పిల్లలను మద్యానికి బానిసను చేసి వారి జీవితాలతో చెలగాటం ఆడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారుమద్యం, డబ్బుల ద్వారా ఎన్నికల్లో గెలవాలని కుట్రలు చేస్తున్నారని దీన్ని తిప్పి కొట్టాల్సిన అవసరం ఉందన్నారు టీఆరెస్, బీజేపీ లు కాంగ్రెస్ ను చంపాలని చూస్తున్నాయని అందుకే రాష్ట్రంలో కాంగ్రెస్ శ్రేణులకు మునుగోడుకు రావాలని పిలుపునిస్తున్నానన్నారు మునుగోడుకు తరలి వచ్చి కాంగ్రెస్ అభ్యర్థికి మద్దతుగా నిలబడాలని కోరారు సర్వేలలో బీజేపీకి మూడోటీఆరెస్, బీజేపీ కుట్రలను ఎదుర్కోవాల్సిన అవసరం ఉందన్నారు ఈ నెల 30న షాద్ నగర్ కు జోడో యాత్ర చేరుకుంటున్న సందర్భంగా మునుగోడు నియోజకవర్గ కాంగ్రెస్ శ్రేణులు రాహుల్ యాత్రలో అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు నవంబర్ 1న మునుగోడు మండల కేంద్రంలో మధ్యాహ్నం 12 గంటలకు మహిళా గర్జన నిర్వహిస్తామన్నారు మునుగోడు ప్రజలు, కాంగ్రెస్ శ్రేణులు మహిళా గర్జనను విజయవంతం చేయాలన్నారు రేపు ఉదయం మక్తల్ లో రాహుల్ భారత్ జోడో యాత్ర ప్రారంభం అవుతుందని 27 నుంచి నవంబర్ 7 వరకు భారత్ జోడో యాత్ర తెలంగాణలో కొనసాగుతుందన్నారు తెలంగాణ బిడ్డలుగా ఒక్కరోజైనా రాహుల్ పాద యాత్రలో పాల్గొనాలని తెలంగాణ ప్రజలకు పిలుపునిచ్చారు ఈ సమావేశంలో మాజీ మంత్రి రామ్ రెడ్డి దామోదర్ రెడ్డి టీపీసీసీ అధికార ప్రతినిధి పున్నా కైలాస నేత డిసిసి అధ్యక్షులు కేతావత్ శంకర్ నాయక్ వెదిరే మెగా రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## మునుగోడులో బీజేపీ జెండా ఎగరడం ఖాయం

**రాష్ట్ర క్యాబినెట్ కు పని పెట్టిన రాజగోపాల్ రెడ్డి**

**యువత... ప్రభుత్వ ఉద్యోగుల మద్దతు బిజెపికే**

**రాజగోపాల్ రెడ్డి రాజీనామా తోనే మునుగోడులో అభివృద్ధి**

**బిజెపి మండల నాయకులు బద్దుల మురళీ కృష్ణ యాదవ్**



వార్త మిర్రర్, నిఘా ప్రతినిధి : కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి రాజీనామా తో నే మునుగోడు నియోజకవర్గంలో యుద్ధ ప్రాతిపదికన అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయని సంస్థాన్ నారాయణపురం బిజెపి మండల నాయకులు బద్దుల మురళీ కృష్ణ యాదవ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెరాస అవినీతి పాలన తోనే మునుగోడు ఉప ఎన్నికలు వచ్చాయని తెలిపారు. మూడున్నర సంవత్సరాలు రాజగోపాల్ రెడ్డి ఏం చేశాడని ప్రశ్నిస్తున్న తెరాస నాయకులు ఆయన రాజీనామా తోనే మునుగోడులో తెరాస ని గెలిపించాలని ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని అన్నారు . రాజగోపాల్ రెడ్డి రాజీనామా తోని చౌటుప్పల్ నుండి నారాయణపూర్ రోడ్డు బాగా అయిందని, యాదవ కులస్తులు అకౌంట్లో గొర్ల కి సంబంధించిన నగదు జమ అయిందని తెలిపారు. రాజగోపాల్ రెడ్డి రాజీనామా చేయకుంటే తెలంగాణ క్యాబినెట్ మొత్తం మునుగోడు నియోజకవర్గంలో ఇంటికి ఇంటికి తిరిగి ప్రజాసమస్యలు పరిష్కరిస్తామని హామీలు ఇచ్చేవార అని ప్రశ్నించారు. ఎనిమిది సంవత్సరాలలో ఎనాడు లేనిది సీఎం కెసిఆర్, కేటీఆర్ ఇతర మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, చైర్మన్లు మండలాలు, గ్రామాల వారీగా ఇంచార్జ్ లుగా ఉంటూ ప్రజాసమస్యలు పరిష్కరిస్తాం టిఆర్ఎస్ ని గెలిపించాలని ప్రజల ని వేడుకోవడం రాజగోపాల్ రెడ్డి ఘనత అని తెలిపారు. ఎవరు ఎన్ని రకాలుగా ప్రయత్నాలు చేసిన మునుగోడులో బిజెపి ఘన విజయం సాధించడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. మునుగోడు నియోజకవర్గ ప్రజలు టిఆర్ఎస్ కల్లబొల్లి మాటలు నమ్మే పరిస్థితిలో లేరని పేర్కొన్నారు.

## కెసిఆర్ ఉద్యమానికి ఊపిరి పోసింది రాజగోపాల్‌రెడ్డి

### నేను 20 ఏళ్లుగా కేసీఆర్ తో ఉన్న .. కెసిఆర్ ఏంటో నాకు తెలుసు.. హుజురాబాద్ ఎమ్మెల్యే ఈటెల



మునుగోడు.వార్త మిర్రర్ : మలి దశ తెలంగాణ ఉద్యమంలో కేసీఆర్ కు వెన్నుదన్నుగా నిలిచింది కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అని హుజురాబాద్ ఎమ్మెల్యే ఈటెల రాజేందర్ అన్నారు బుధవారం మండల పరిధిలోని ఇప్పర్తి కిష్టాపురం తదితర గ్రామాలలో బిజెపి అభ్యర్థి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి తో కలిసి ఉప ఎన్నికల్లో భాగంగా రోడ్ షో నిర్వహించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ కిష్టాపురం లో నేను మాట్లాడే మాటలు తప్పయితే ముక్కు నేలకు రాస్తా అని సవాల్ విసిరారు. తెలంగాణ ఉద్యమానికి ఎవరు దిక్కులేని నాడు ఆదుకున్న నాయకుడు ముద్దుబిడ్డ రాజగోపాల్ రెడ్డి అని మరోసారి స్పష్టం చేశారు. 2006 ఎన్నికల్లో ఎవరు దిక్కు లేకపోతే ఇప్పుడు నీ పక్కకు ఉన్న ఆంధ్ర కాంట్రాక్టర్లు ఎవరు లేని సమయాన నీకు సపోర్ట్ చేసిన బిడ్డ రాజగోపాల్ రెడ్డి కాదా అని కెసిఆర్ కు గుర్తు చేశారు. ఆనాడు పార్లమెంటులో స్వయంగా సోనియాగాంధీ ముందు ప్రణబ్ ముఖర్జీ హెచ్చరించినా కూడా పదవి కంటే తెలంగాణ ముఖ్యమని నినదించిన ధీరుడు రాజగోపాల్ రెడ్డి అని అన్నారు కాంగ్రెస్ పార్టీకి మొదట ద్రోహం చేసింది కెసిఆర్ అని ఆరోపించారు కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ ద్వారా 25 వేల కోట్లు ఇస్తూ మద్యం అమ్మకాల ద్వారా 40 వేల కోట్లు సంపాదిస్తున్న దుర్మార్గుడు కేసీఆర్ అని అన్నారు గ్రామ గ్రామాన ఎన్ని బెల్ట్ షాపులు పెట్టించాడు ప్రజలు గమనించాలన్నారు దళిత బంధు మహిళా రుణాలు డబల్ బెడ్ రూమ్ ఇండ్లు మూడు ఎకరాల భూమి వంటి అనేక హామీలను అటకెక్కించిన ఘనుడు కేసీఆర్ అని ప్రజలు గ్రహించాలన్నారు. రాబోయే ఉప ఎన్నికలలో కేసీఆర్ అహంకారాన్ని బొంద పెట్టడంలో మీ పాత్ర సమర్థవంతంగా పోషించాలని పిలుపునిచ్చారు బిజెపి అభ్యర్థి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ 8 ఏళ్లుగా మాటలకే పరిమితమైన కేసీఆర్ ఎటువంటి అభివృద్ధి చేయలేదని ఆరోపించారు ప్రజలు కోరుకునే ఇల్లు చదువు వైద్యం ఉపాధి కల్పించలేని ప్రభుత్వాలను గజదించాలన్నారు తెలంగాణ వస్తే బతుకులు బాగుపడతాయని అన్ని వర్గాలు సమిష్టిగా ఉద్యమాలు నిర్వహిస్తే కెసిఆర్ కుటుంబ సభ్యులు మాత్రమే తెలంగాణ ఫలాలను అనుభవిస్తున్నారన్నారు అసెంబ్లీ సాక్షిగా నియోజకవర్గ సమస్యల గురించి ఎన్నోమార్లు ప్రభుత్వానికి మొరపెట్టుకున్న స్పందించకపోవడం దారుణం అన్నారు ప్రతిపక్షం లేకుండా ప్రశ్నించే గొంతుని నొక్కియడమే ఎజెండాగా పెట్టుకొని పరిపాలన చేస్తున్న టిఆర్ఎస్కు మునుగోడు ఉప ఎన్నికల్లో గట్టిగా బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో చొప్పదండి మాజీ ఎమ్మెల్యే బొడిగె శోభ నాయకులు వేదాంతం గోపీనాథ్ బూడిద లింగయ్య యాదవ్ చెరుకు మల్లయ్య చెరుకుపల్లి వెంకటేశం తదితరులు పాల్గొన్నారు



## రేపు గ్రూప్-1 ప్రిలిమినరీ కీ

**అభ్యర్థుల ఓఎంఆర్‌లు కూడా విడుదల.. చివరి దశకు చేరిన స్కానింగ్ ప్రక్రియ**

హైదరాబాద్: గ్రూప్-1 పోస్టుల భర్తీ కోసం నిర్వహించిన ప్రిలిమినరీ పరీక్ష ప్రాథమిక 'కీ'ని ఈ నెల 28న విడుదల చేయాలని తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిర్ణయించినట్టు తెలిసింది. కీతో పాటు అభ్యర్థుల ఓఎంఆర్ షీట్లను కూడా వెబ్‌సైట్‌లో ఉంచనున్నారు. ప్రిలిమినరీ పరీక్షను ఈ నెల 16న నిర్వహించిన విషయం తెలిసిందే. మొత్తం 503 పోస్టులకు 3,80,202 మంది దరఖాస్తు చేసుకోగా, వారిలో 2,86,031 మంది పరీక్ష రాశారు. 150 మార్కులకు నిర్వహించిన పరీక్షలో 150 ప్రశ్నలు ఇచ్చారు.

## కమలం వైపే ఆ రెండు మండలాల ఓటర్లు

### చౌటుప్పల్, నారాయణపూర్లలో కమలం వికసించే ఛాన్స్
### మంత్రులు, ఎమ్మెల్యేలు ఇన్చార్జిలుగా ఉన్న ప్రయోజనం నిల్
### ఓటర్లను ఆకట్టుకోవడంలో అమాత్యులు, శాసనసభ్యులు ఫెయిల్
### అందుకు భిన్నంగా కొనసాగుతున్న కమలనాథుల ప్రచారం


( గొల్లూరి గణేష్ సాగర్)

యాదాద్రి, వార్త మిర్రర్ ప్రతినిధి




మునుగోడు ఉప ఎన్నికల్లో అధికార టిఆర్ఎస్ పార్టీ మంత్రులను, ఎమ్మెల్యేలను క్షేత్రస్థాయిలో మోహరించినప్పటికీ, చౌటుప్పల్ సమస్తాన్ నారాయణపూర్ మండల ప్రజలు కమలం వైపే మొగ్గు చూపుతున్నారు. ఈ రెండు మండలాలలో బిజెపి వైపే ఓటర్లు మొగ్గుచూపుతుండడం తో, మునుగోడు ఉపఎన్నిక ఫలితాన్ని తీవ్రంగా ప్రభావితం చేయనుంది. మిగతా మండలాలతో పోలిస్తే, చౌటుప్పల్, సంస్థాన్ నారాయణపురం మండలాల పరిధిలో ఓటర్ల సంఖ్య అధికంగా ఉండటమే దానికి కారణం. మునుగోడు ఉప ఎన్నికలలో గెలుపే లక్ష్యంగా ఎంపీటీసీ స్థాయిలో మంత్రులను ఇన్చార్జిలుగా, వార్డు స్థాయికి ఎమ్మెల్యే లు గా ఉన్న ఇంచార్జులు గా వ్యవహరిస్తున్న వారి అనుచర గణం ఆర్భాటాలే తప్ప ప్రజల వద్దకు వెళ్లలేకపోతున్నారని విమర్శలు వినిపిస్తున్నాయి.. ప్రతిరోజు తమ వెంట తిరిగే కార్యకర్తలకు తాగినంత మందు, తిన్నంత తిండి అనే ధోరణిని ప్రదర్శిస్తున్నారు తప్పితే, ప్రజలను పార్టీ వైపు ఆకర్షించడంలో మంత్రులు, ఇన్చార్జులు ఇప్పటివరకు ఘోరంగా విఫలమయ్యారని సొంత పార్టీ నాయకులేఅసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు. టిఆర్ఎస్ పార్టీ ఇన్చార్జులుగా వ్యవహరిస్తున్న మంత్రులు, ఎమ్మెల్యేల తీరు ఇలా ఉండగా... బిజెపి నాయకులు, కార్యకర్తలు ప్రజల చెంతకు వెళ్లి టిఆర్ఎస్ పార్టీ అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను వివరిస్తూ క్షేత్రస్థాయిలో ఓటర్లను ఆకట్టుకోవడంలో సక్సెస్ అయినట్లు స్పష్టమవుతుంది . అందుకే, చౌటుప్పల్ నారాయణపూర్ మండల ప్రజలు కమలం వైపే మొగ్గు చూపుతున్నారు రాజకీయ పరిశీలకులు విశ్లేషిస్తున్నారు.

## నేటి నుంచి మళ్లీ రాహుల్ యాత్ర



హైదరాబాద్, మహబూబ్‌నగర్: తెలంగాణలో ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్ర గురువారం పునః ప్రారంభం కానుంది. యాత్ర రెండో రోజు సుమారు 28 కి.మీ. మేర కొనసాగనుంది. ఈ మేరకు కాంగ్రెస్ శ్రేణులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశాయి. ఈ నెల 23న కర్ణాటకలోని రాయచూర్ నుంచి కృష్ణానది బ్రిడ్జి మీదుగా తెలంగాణలోని మక్తల్ నియోజకవర్గంలోకి రాహుల్ పాదయాత్ర ప్రవేశం జరిగిన సంగతి తెలిసిందే.






## మంత్రి తన్నీరు హరీష్ రావు ను కలిసిన నాయి బ్రాహ్మణ సంఘం రాష్ట్ర అధ్యక్షులు రాచమల్ల బాలకృష్ణ

యాదాద్రి వార్త మిర్రర్ : ప్రగతి భవన్ లో మాజీ ఎమ్మెల్సీ కర్నే ప్రభాకర్ ఆధ్వర్యంలో రాష్ట్ర నాయి బ్రాహ్మణ సంఘం నాయకులు మంత్రి తన్నీరు హరీష్ రావు తలసాని శ్రీనివాస్ యాదవ్ లను కలిశారు ఈ కార్యక్రమంలో నాయి బ్రాహ్మణ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు గడన రాజు,పెంబర్తి శ్రీనివాస్,సర్పంచ్ ల ఫోరం యాదాద్రి జిల్లా అధ్యక్షులు శికిలమెట్ల శ్రీహరి ,మునుగోడు నియోజకవర్గ అధ్యక్షులు శికిలమెట్ల ప్రభాకర్,నాయకులు శికిలమెట్ల శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



## న్యాయం అయ్యేంతవరకు మీ వెంట ఉండి పోరాటం చేస్తా: ఎంపీ ఆర్ కృష్ణయ్య

రంగారెడ్డి జిల్లా. హస్తినాపురం వార్త మిర్రర్ అక్టోబర్ 26 : ఈరోజు హైదరాబాద్ బీసీ భవన్ లో ఎంపీ ఆర్ కృష్ణయ్య మాట్లాడుతూ పోలీస్ కానిస్టేబుల్ ప్రశ్నాపత్రంలో వచ్చిన తప్పులను సరిదిద్ది 22 మార్కులను కలపాలనే తెలంగాణ సర్కారుకు విజ్ఞప్తి చేశారు. బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి బొమ్మ వెంకటేష్ ఇతర ముఖ్య నాయకులు 2000 మంది అభ్యర్థులు వివిధ జిల్లాల నుంచి బీసీ భవన్ చేరుకొని ఆర్ కృష్ణయ్య వినతి పత్రం ఇచ్చి న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు..అభ్యర్థులకు తగు న్యాయం అయ్యేంతవరకు మీ వెంట ఉండి పోరాటం చేస్తానని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు.



## రాజాపూర్ మండల రెడ్డి సేవా సమితి ఆధ్వర్యంలో డిసిఎంఎస్ పట్ల ప్రభాకర్ రెడ్డి జన్మదిన వేడుకలు

వార్త మిర్రర్ జడ్చర్ల : రాజాపూర్ మండలంలోని రెడ్డి సేవా సమితి ఆధ్వర్యంలో డీసీఎంస్ చైర్మన్ పట్ల ప్రభాకర్ రెడ్డి జన్మదిన వేడుకలు రాజాపూర్ మండల రెడ్డి సేవా సమితి ఘనంగా ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాజాపూర్ గ్రామ సర్పంచ్ కె బచ్చిరెడ్డి, పి శేఖర్ రెడ్డి, పి సురేందర్ రెడ్డి, ఎం శ్యాంసుందర్ రెడ్డి, బి గోపాల్ రెడ్డి , బి రవీందర్ రెడ్డి ,కె శ్రీధర్ రెడ్డి , కె హరికృష్ణ రెడ్డి,కే విష్ణువర్ధన్ ,భానుచందర్ , కె నరేష్ అనిల్ ,డి రాజేందర్ రెడ్డి పాల్గొన్నారు

## ఎల్ బి నగర్ పరిసర ప్రాంతాల ప్రజలకు ఆత్మీయ సమ్మేళన ఆహ్వానం



రంగారెడ్డి జిల్లా. హస్తినాపురం వార్త మిర్రర్ అక్టోబర్ 26 : మునుగోడు నియోజకవర్గ ఉప ఎన్నికల సందర్భంగా ముఖ్య మంత్రి కెసిఆర్ మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్ ఆదేశాల మేరకు మునుగోడు నియోజకవర్గ తెరాస పార్టీ అభ్యర్థి కూసు కుంట్ల ప్రభాకర్‌రెడ్డికి మద్దతుగా మునుగోడు నియోజకవర్గం నాంపల్లి ఎన్నికల ఇంచార్జి పశుసంవర్ధక మరియు సినిమాటోగ్రఫీ శాఖా మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో ఎల్ బి నగర్ పరిసర ప్రాంతాలలో నివాసం ఉంటున్న నాంపల్లి ఓటర్లతో ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం పిండి పుల్లారెడ్డి గార్డెన్స్ సాగర్ రింగ్ రోడ్డు వద్ద బైరామల్ గూడ ఎల్ బి నగర్. లో నిర్వహించుచున్నారని మునుగోడు నియోజకవర్గం ప్రజలందరూ హాజరు కావాలని కోరారు



## టిఆర్ఎస్ ఎమ్మెల్యే దిష్టి బొమ్మ దహనం

సంస్థాన్ నారాయణపురం. వార్త మిర్రర్: మండల కేంద్రంలో పద్మశాలి ఆధ్వర్యంలో చౌటుప్పల్ లో మూడు రోజుల క్రితం వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ పద్మశాలీల మొగ్గంపైన కాళ్లని మోపి నేతన్నలను అవమాన పరిచినట్లు దీనికి నిరసనగా నారాయణ పద్మశాలి సంఘాల ఆధ్వర్యంలో ఎమ్మెల్యే దిష్టిబొమ్మని సంస్థాన్ నారాయణపురం చౌరస్తాలో నిరసన తెలుపుతూ దగ్నం చేశారు.బిజెపి రాష్ట్ర నాయకులు దోనూరి వీరారెడ్డి విచ్చేసి నేత కార్మికులకు మద్దతు తెలిపారు. పద్మశాలి కుల సంఘం అధ్యక్షులు సూరపల్లి జనార్దన్,చేనేత సొసైటీ డైరెక్టర్లు సన్ శెట్టి లక్ష్మీనారాయణ, సూరపెల్లి శివాజి,వంగరి రఘు, ఏ.నరసింహ, చేనేత కార్మిక సంఘం అధ్యక్షులు గంజి వెంకటేశం,చెరుపల్లి లక్ష్మయ్య, చిలుకూరి శీను,మేకని రామకృష్ణ, సూరంపల్లి జవహర్,వేణు,దోర్నాల అంజయ్య,సింగం భాస్కర్, పున్న సత్తి తదితరులు పాల్గొన్నారు

# నాగోల్ పై ఓవర్ను ప్రారంభించిన మున్సిపల్ శాఖమంత్రి కేటీఆర్

రంగారెడ్డి జిల్లా. హస్తినాపురం వార్త మిర్రర్ అక్టోబర్ 26 : తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన వ్యూహాత్మక రహదారి అభివృద్ధి పథకంలో భాగంగా నిర్మాణమైన నాగోల్ ఫ్లైఓవర్ ను తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ హైదరాబాద్ నగరంలో ట్రాఫిక్ రద్దీని నివారించడానికి ఎస్ ఆర్ డి పి ద్వార తెలంగాణ ప్రభుత్వం నిర్మించిన మరో ఫ్లై ఓవర్ నేటి నుండి ప్రజలకు అందుబాటులోకి వస్తుంది అని ఎల్బీ నగర్ – ఉప్పల్ ల మధ్య ట్రాఫిక్ సమస్యను అధిగమించేందుకు నాగోల్ వద్ద రూ. 143.58 కోట్లతో నిర్మించిన 990 మీటర్ల పొడవు గల ఆరు లేన్ల ఫ్లై ఓవర్ ప్రజలకు అందుబాటులోకి వస్తుందని మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్ అన్నారు ఈ కార్యక్రమంలో ఎల్బీనగర్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి మాట్లాడుతూ ట్రాఫిక్‌ను నియంత్రించి వాహనాల రాకపోకలను సులువు చేసే లక్ష్యంతో వ్యూహాత్మక రోడ్ల అభివృద్ధి ప్రణాళిక (ఎస్ఆర్‌డీపీ)లో భాగంగా బల్దియా నిర్మిస్తున్న ఫ్లైఓవర్లు, అండర్‌పాస్‌ల పనులు పరుగులు పెడుతున్నాయి. ఎస్ ఆర్ డి పి ఫలాలు మహానగరానికి మహర్ధశను తీసుకు వసు న్నాయి. నిత్యం పద్మవ్యూహాన్ని తలపించే ట్రాఫిక్ చిక్కులకు చెక్ పెడుతూ బ్రేకులు వేయ కుండా సాఫీగా సాగిపోయేలా రాచమార్గాలను అందుబాటులోకి తీసుకువస్తున్నాయి అని తెలిపారు. ఎల్బీనగర్ నియోజకవర్గం లోని పలు చోట్ల ఉన్న రిజిస్ట్రేషన్ సమస్యను పరిష్కారం చేసి 4,5 రోజుల్లో తీపి కబురు అందిస్తానని మంత్రి కేటీఆర్ తెలిపారు. మంత్రి మల్లారెడ్డి ,



మేయర్ విజయ లక్ష్మి , ఎమ్మెల్సీలు మహేందర్ రెడ్డి ఎగ్గే మల్లేశం, దయానంద్, జనార్ధన్ రెడ్డి కార్పొరేషన్ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్ గుప్త కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు,పలు డివిజన్ ల అధ్యక్షులు, నాయకులు మరియు అన్ని విభాగాల అధికారులు పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వాములకు నిత్య అన్న ప్రసాద వితరణ

మిర్యాలగూడ వార్త మిర్రర్ : కార్తీక మాసము సందర్భంగా అయ్యప్పస్వామి భక్తులకు బి ఎల్ ఆర్ బ్రదర్స్ ఆధ్వర్యంలో బుధవారం నిత్య అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని సామాజికవేత్త బత్తుల లక్ష్మారెడ్డి దంపతులు అయ్యప్ప స్వామి పూజ కార్యక్రమం అనంతరం ప్రారంభించారు. అయ్యప్ప స్వాములకు ఈ నెల 26 నుండి వచ్చేనెల 23వ తేదీ వరకు మిర్యాలగూడ పట్టణంలోని చింతపల్లి రోడ్ లోగల బండి కన్వెన్షన్ హాల్లో నిత్య అన్నప్రసాదాన్ని అయ్యప్ప స్వాములకు అందిస్తామని బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. అయ్యప్ప మాల దీక్ష చేస్తున్న స్వాములు మధ్యాహ్నం భిక్షకై ఎవరు కూడా ఇబ్బంది పడ కూడా దాన్నే ఉద్దేశంతో ఈ కార్యక్రమం కొన్ని ఏళ్లుగా ప్రతి సంవత్సరము అయ్యప్పస్వామి భక్తులకు అన్నప్రసాదాన్ని అందజేస్తున్నామని అన్నారు. పట్టణ మరియు వివిధ ప్రాంతాల నుంచి మిర్యాలగూడ కి వచ్చే అయ్యప్ప స్వాములు ఈ అవకాశాన్ని స్వాములు అందరూ వినియోగించుకోవాలని ప్రతిరోజు 12 గంటలకు అన్నప్రసాద బిక్ష ప్రారంభం అవుతుందని తెలిపారు. గురు స్వామి బండి



యాదగిరి రెడ్డి, ఇతర గురు స్వాములు, కాంగ్రెస్ పార్టీ నాయకులు అమరేందర్ రెడ్డి, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నూకల వేణుగోపాల్ రెడ్డి కౌన్సిలర్లు దేశి డి శేఖర్ రెడ్డి, రవి నాయక్, గార్లపాటి శేఖర్ రెడ్డి, గురు స్వాములు అయ్యప్ప భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా డీసీఎంఎస్ చైర్మన్ పట్ల ప్రభాకర్‌రెడ్డి జన్మదిన వేడుకలు

### జన్మదిన వేడుకలకు ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి



వార్త మిర్రర్ జడ్చర్ల : ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా డీసీఎంఎస్ చైర్మన్ పట్ల ప్రభాకర్ రెడ్డి 60వ జన్మదిన వేడుకలను బుధవారం రాజాపూర్ బాలానగర్ మండలాలలో అభిమానులు, టిఆర్ఎస్ పార్టీ కార్యకర్తల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జడ్చర్ల ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై శాలువా పూలమాలలతో డీసీఎంఎస్ చైర్మన్ పట్ల ప్రభాకర్ రెడ్డిని ఘనంగా సన్మానించి కేక్ తినిపించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అంతకుముందు గొల్లపల్లి లలితాంబిక అమ్మవారి దేవాలయంలో పట్ల ప్రభాకర్ రెడ్డి సతి సమేతంగా దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అక్కడినుండి అభిమానులు పార్టీ కార్యకర్తలు ఏర్పాటుచేసిన భారీ కాన్వాయ్ తో బయలుదేరి రాజాపూర్ మండలం ముదిరెడ్డిపల్లి గ్రామంలో పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున ఏర్పాటుచేసిన జన్మదిన వేడుకలో పాల్గొని కేక్ కట్ చేశారు .పార్టీ నాయకులు పెద్ద ఎత్తున శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించి పట్ల ప్రభాకర్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అక్కడినుండి బ్యాను భజంత్రీలతో భారీ కాన్వాయ్ తో బయలుదేరి తిరుమలాపూర్, చిన్న వెల్లి, కుచరకల్, రాజాపూర్, రంగారెడ్డి గూడా, కేతిరెడ్డిపల్లి తదితర గ్రామాలలో పార్టీ అనుచరులు అభిమానులు పట్ల ప్రభాకర్ రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలలో పట్ల ప్రభాకర్ రెడ్డి పాల్గొని కేక్ కట్ చేశారు. అన్ని గ్రామాలలో పెద్ద ఎత్తున పాల్గొన్న అభిమానులు పార్టీ కార్యకర్తలు ఆయనను శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. కేతిరెడ్డిపల్లి నుండి వందల సంఖ్యల వాహనాల కాన్వాయ్ తో ఓపెన్ టాప్ వాహనంలో పట్ల ప్రభాకర్ రెడ్డి బయలుదేరి బాలానగర్ మండలానికి చేరుకున్నారు. బాలనగరం మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహానికి పట్ల ప్రభాకర్ రెడ్డి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. బాలానగర్ మండలంలో పార్టీ కార్యకర్తలు అభిమానులు గజమాలను ట్రైన్ సహాయంతో పట్ల ప్రభాకర్ రెడ్డికి వేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి ముఖ్య అతిథి హాజరై పట్ల ప్రభాకర్ రెడ్డితో కలిసి ఓపెన్ టాప్ వాహనంలో పెద్ద ర్యాలీతో సమావేశ కార్యక్రమానికి చేరుకున్నారు. జన్మదిన సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి, ఎంపీ మన్నె శ్రీనివాస్ రెడ్డి, అభిమన్యు రెడ్డిలు పట్ల ప్రభాకర్ రెడ్డికి శాల్వా పూలమాలతో ఘనంగా సన్మానించి కేక్ తినిపించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా పెద్ద ఎత్తున సమావేశానికి పాల్గొన్న కార్యకర్తలు అభిమానులను ఉద్దేశించి ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి ప్రసంగించారు. ఉమ్మడి బాలనగర్ మండలంలో డీసీఎంఎస్ చైర్మన్ పట్ల ప్రభాకర్ రెడ్డి జన్మదిన వేడుకలను ఎన్నడు లేని విధంగా ఉమ్మడి మండలంలో అంగరంగ వైభవంగా నిర్వహించడం పట్ల జడ్చర్ల నియోజకవర్గం వ్యాప్తంగా చర్చనీయ అంశమయ్యింది. నియోజకవర్గంలో పట్ల ప్రభాకర్ రెడ్డి జన్మదిన వేడుకలు నిర్వహించడం నియోజావర్గ ప్రజలను ఆకర్షించింది. ఈ కార్యక్రమంలో ఉమ్మడి బాలానగర్ మండల టిఆర్ఎస్ పార్టీ నాయకులు పట్ల ప్రభాకర్ రెడ్డి అభిమానులు పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# బాలల హక్కుల పరిరక్షణ మనందరి బాధ్యత

హుజూర్ నగర్ అక్టోబర్ 26 వార్త మిర్రర్ ప్రతినిధి : బాలల హక్కుల పరిరక్షణ లో మనందరం పూర్తి బాధ్యతతో వుండాలని బాలల హక్కుల పరిరక్షణ కమిటీ జిల్లా సమన్వయ కర్త సాయి త్రిలోక్ అన్నారు.గరిడేపల్లిమండల పరిధిలో ని గానుగబండ గ్రామం లో బుధవారం బాలల పరిరక్షణ కమిటీ ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమం లో ఆయన మాట్లాడుతూ ఎవరైనా అనాధ బాలలు ఉంటే వారిని ప్రభుత్వమే దతత్త తీసుకొని వారికి, విద్య తో పాటు, పెద్ద అయిన తర్వాత వారి జీవనాదారం కొరకు ఎదో ఒక ఉపాధిని ఏర్పాటు చేసి మంచి పౌరులు గా తీర్చిదిద్దే అవకాశం ఉందని, మరియు ఎవరైనా పిల్లలు లేనివారు, పిల్లలను ఎలా దతత్త తీసుకోవాలో వివరించారు. బాల్య వివాహలు చట్టరీత్యా నేరమని, బాలలపై ఎవరైనా వేదింపులకు పాల్పడితే చైల్డ్ హెల్ప్ లైన్ 1098 కు ఫోన్ చేయాలని ఆయన కోరారు.అనంతరం గ్రామ బాలల పరిరక్షణ కమిటీ ని గ్రామ సర్పంచ్ పంగ వీరాస్వామి చైర్మన్ గా అంగన్వాడీ టీచర్ పోకల వెంకమ్మ కన్వీనర్ గా కమిటీ ని ఏర్పరిచారు. ఈ కార్యక్రమం లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు నట్టే శ్రీనివాసరావు,



బాలల పరిరక్షణ కమిటీ డివిజన్ కన్వీనర్ సఫియా అంగన్వాడీ టీచర్స్ అమరావరపు సత్యవతి, జంగం అనిత గ్రామ పెద్దలు మరియు పిల్లలు వారి తల్లి తండ్రులు పాల్గొన్నారు.



## డీసీఎంఎస్ చైర్మన్ పట్ల ప్రభాకర్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన రాజాపూర్ బాలానగర్ మండల కురువ సంఘం నాయకులు

వార్త మిర్రర్ జడ్చర్ల : ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా డీసీఎంఎస్ చైర్మన్ పట్ల ప్రభాకర్ రెడ్డి జన్మదిన సందర్భంగా రాజాపూర్ బాలానగర్ మండల కురువ సంఘం నాయకులు డిసిఎంఎస్ చైర్మన్ పట్ల ప్రభాకర్ రెడ్డికి శాల్వాతో సన్మానించి కేక్ తినిపించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో రాజాపూర్ మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు శ్రీశైలం యాదవ్, కురువ శ్రీను, రాజాపూర్ గ్రామ ఉపసర్పంచి అల్లే శ్రీను, రాజాపూర్ కురువ సంఘం అధ్యక్షులు అల్లే తిరుపతయ్య, శ్రీకృష్ణ, సున్నపు శ్రీను, కే శ్రీను, తదితరులు పాల్గొన్నారు

# ఇస్కాన్ యాదాద్రి వారి ఆధ్వర్యంలో ఘనంగా గోవర్ధనగిరి పూజ

### పసుపునూరి నాగభూషణం ఇంట్లో గోపూజ

భువనగిరి అక్టోబర్ 26 వార్త మిర్రర్ యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణ ప్రముఖ వ్యాపారవేత్త , రైస్ మిల్లర్ అసోసియేషన్ అధ్యక్షుడు పసుపునూరి నాగభూషణం కిసాన్ నగర్ లోని చత్రపతి శివాజీ పార్క్ , రాధాకృష్ణ హాస్పిటల్ వెనక వీధిలో ఆయన నివాసంలో ఘనంగా దామోదర గోవర్ధన పూజ , గోపూజ , దామోదర హారతి , భగవద్గీత ప్రవచనం ప్రవచనకర్త స్వరూప ఇస్కాన్ యాదాద్రి ఆధ్వర్యంలో భగవద్గీత ప్రవచనం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమము సందర్భముగా గోవర్ధనగిరి పూజ సందర్భంగా మాట్లాడుతూ దేవాది దేవుడు కృష్ణ భగవానుడు , అనంతమైన అవతారాల యొక్క లీలలను కలియుగంలో శ్రవణము చేసినంత మాత్రాన సకల పాపముల నుండి విముక్తి పొంది జీవితము ఆనందమయం కాగలదని అలాగే కలియుగము యొక్క ముఖ్యమైన ధర్మము హరినామ సంకీర్తన అని శాస్త్ర సహితముగా వివరించి మరి ఇతర ఎన్నో విషయాలను అందించబడ్డాయి. ఈ కార్యక్రమానికి కుటుంబ సభ్యులు బంధు మిత్రులతో విచ్చేసి గోమాత గోవర్ధన దామోదర ఆశీర్వచనములను పొందుతారని ధ్యానము , జప మాల తద్వారా సమస్త దుఃఖముల నుండి విముక్తి పొంది ఆనందమయ జీవితానికి సోపానం అవుతుంది. ఈ కార్యక్రమంలో సోమ సీతారాములు , మిస్రిలాల్ ఘటాని శ్యామ్ , బాదం ప్రకాష్ , సోమ కృష్ణమూర్తి , చింతా



శ్రీనివాస్ , చీకటిమల్ల రాములు , గట్టు ప్రకాష్ , పెంట బాలరాజు , అంబరీష , సంతోష్ కుమార్, నంగునూరి విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## భారత్ జూడో యాత్ర విజయవంతం చేద్దాం

### రాజాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గోనెల రమేష్



వార్త మిర్రర్ జడ్చర్ల : కాంగ్రెస్ నాయకులు రాహుల్ గాంధీ తలపెట్టిన కాశ్మీర్ టు కన్యాకుమారి భారత్ జూడో యాత్ర విజయవంతం చేయాలని రాజాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గోనెల రమేష్ అన్నారు. జడ్చర్ల నియోజకవర్గం నుండి జూడో యాత్రలో ప్రతి కాంగ్రెస్ కార్యకర్త పాల్గొని జోడు యాత్రను విజయవంతం చేయాలని అలాగే రాబోయే అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చేటట్లు ప్రతి కార్యకర్త పనిచేయాలని ఆయన అన్నారు



## తిరుమలాపూర్ ప్రభుత్వ పాఠశాలను పరిశీలించిన సెక్టోరియల్ అధికారులు

వార్త మిర్రర్ జడ్చర్ల : మహబూబ్నగర్ జిల్లా రాజాపూర్ మండల పరిధిలోగల తిరుమలాపూర్ ప్రభుత్వ పాఠశాలను జిల్లా స్థాయి అధికారులు మన ఊరు మన బడి తొలిమెట్టు పర్యవేక్షణలో భాగంగా PS తిర్మలాపూర్ మరియు కుతినేపల్లి పాఠశాలలను పర్యవేక్షించారు మన ఊరు మన బడి కార్యక్రమంలో జరుగుతున్న పనులు మరియు తొలిమెట్టు లో భాగంగా విద్యార్థుల నైపుణ్యాలు పర్యవేక్షించారు ఈ కార్యక్రమంలో జిల్లా సెక్టోరియల్ అధికారులు శ్రీనివాస్ రెడ్డి, బాలుయాదవ్, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ఆనంద్ కుమార్, ఉపాధ్యాయులు,తదితరులు పాల్గొన్నారు

## అనారోగ్యంతో ఉన్న వ్యక్తిని పరామర్శించిన వైయస్సార్‌టిపి మండల అధ్యక్షుడు శేఖర్ నేత



వార్త మిర్రర్ కడ్తాల్ : రంగారెడ్డి జిల్లా కడ్తాల్ మండలనికి చెందిన ముడ. అశోక్. మూడు రోజుల క్రితం కంటి ఆపరేషన్ కావడంతో. వైయస్సార్ టిపి కడ్తాల్ మండల అధ్యక్షుడు శేఖర్ నేత వారి నివాసానికి వెళ్లి పండ్లు అందచేసి పరామర్శిం చడం జరిగింది... ఈ కార్యక్రమంలో గోవిందాపల్లి సర్పంచ్ రాములు నాయక్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ లాయక్ అలీ చిప్ప చందు మరియు తదితరులు పాల్గొన్నారు



## పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించిన రాష్ట్ర నాయకులు గోల్డ్ శ్రీనివాస్‌రెడ్డి

మాడుగుల వార్త మిర్రర్ న్యూస్ అక్టోబర్ 26 : రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం మాడుగుల మండలం ఇర్విన్ గ్రామంలో తెరాస సీనియర్ నాయకులు మందాస్ అంజయ్య అనారోగ్యంతో మృతి చెందారు ఈ విషయం తెలుసుకున్న తెరాస రాష్ట్ర నాయకులు గోలి శ్రీనివాస్ రెడ్డి వారి కుటుంబాన్ని పరామర్శించి పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో జి ఎస్ ఆర్ యువసేన పాల్గొన్నారు



## టిఆర్ఎస్ పార్టీ సభ్యత్వంతో నిరుపేద కుటుంబానికి అండ

భువనగిరి : వార్త మిర్రర్ భువనగిరి మండలం చీమల కొండూరు గ్రామానికి చెందిన నారికాడపు సుదర్శన్ కొద్ది నెలల క్రితం ప్రమాదవశాత్తు మృతి చెందాడు. అతనికి టిఆర్ఎస్ సభ్యత్వం పొందినందున రెండు లక్షల రూపాయల ఇన్సూరెన్స్ చెక్కును బుధవారం భువనగిరిలో ఎమ్మెల్యే పైళ్ళ శేఖర్ రెడ్డి, ఎమ్మెల్సీ భాను ప్రసాద్ రావు మృతుని కుమారుడు ఉదయ్ కి అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేసీఆర్ ప్రభుత్వ పథకాలే కాకుండా పార్టీ తీసుకున్న నిర్ణయాలు ప్రజలకు మేలు అయ్యే విధంగా ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్( %దీ=వా%) జిల్లా నాయకులు జీలుగు సతీష్ పవన్, టిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు పల్లెర్ల జాంగిర్, బాలస్వామి, నారి కడప నర్సింగరావు పాల్గొన్నారు.



## సహృదయ వృద్ధాశ్రమంలో అన్నదానం కార్యక్రమం

భువనగిరి,అక్టోబర్26 ( వార్త మిర్రర్ ) భువనగిరి మున్సిపల్ పరిధి రాయగిరిలో వాసవి క్లబ్ యాదాద్రి భువనగిరి ఆధ్వర్యంలో వాసవి క్లబ్ వ్యవస్థాపకులు కేసీ గుప్తా వర్ధంతి సందర్భంగా వారి ఫోటో నివాళిలు అరిపించడం జరిగింది మరియు అమావాస్య సందర్భంగా రాయిగిరి సహృదయ అనాధ వృధాశ్రమం నందుకీర్తిశేషులు మంచాల విశ్వనాధం రత్నమ్మ జ్ఞాపకార్థం క్లబ్ అధ్యక్షులు మంచాల ప్రభాకర్ కుటుంబ సభ్యులచే అన్నదాన కార్యక్రమం జరుపబడింది .ఈ కార్యక్రమానికి క్లబ్ కార్యదర్శి బల్లి సోమ శేఖర్ తదితరులుపాల్గొన్నారు.

## ప్రయాణికుల కోసం కుర్చీల ఏర్పాటు

### బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు గోలి శ్రీనివాస్‌రెడ్డి



వెల్దండ వార్త మిర్రర్ న్యూస్ అక్టోబర్ 26 : కల్వకుర్తి నియోజకవర్గం వెల్దండ మండల పరిధిలోని రాగాయిపల్లి గ్రామంలో బస్ స్టాప్ వద్ద ప్రయాణికుల కోసం గోలి శ్రీనివాస్ రెడ్డి అభిమానంతో బర్కం గణేష్ శ్రీనివాస్ రెడ్డి అభిమాని ఆయన పేరుతో సిమెంట్ తో తయారు చేసిన కుర్చీలను ఏర్పాటు చేశారు. ఈ కుర్చీలను శ్రీనివాస్ రెడ్డి పరిశీలించి ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకొని ఏర్పాటు చేసినందుకు గణేష్ ను గోలి శ్రీనివాస్ రెడ్డి అభినందించారు. పెద్దాపూర్ సర్పంచ్ గోరటి శ్రీనివాస్, సింగిల్ విండో డైరెక్టర్ నాగులు నాయక్, ఏఎంసి డైరెక్టర్ సురుమల్ల సుభాష్, బిఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షులు కొండల్ యాదవ్, ఆమనగల్లు మున్సిపాలిటీ బిఆర్ఎస్ కార్యదర్శి వడ్డేమోని శివకుమార్, జిఎస్ఆర్ యువసేన నాయకులు వరికుప్పల రాజశేఖర్ చలిచీమల సతీష్ పాల్గొన్నారు.

## ఒక కోటి తొమ్మిది లక్షల విలువగల కళ్యాణ లక్ష్మి మరియు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేసిన డాక్టర్ కల్వకుంట్ల సంజయ్



వార్త మిర్రర్ ప్రతినిధి, కోరుట్ల 26 : టిఆర్ఎస్ పార్టీ తెలంగాణ ప్రభుత్వం పేదింటి ఆడపడుచుల పెళ్లిళ్ల కోసం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కళ్యాణ లక్ష్మి పథకం, మరియు అనారోగ్యంతో ఆసుపత్రుల పాలైన నిరుపేద కుటుంబాలను ఆదుకోవాలని లక్ష్యంతో చేపట్టిన సిఎం రిలీఫ్ ఫండ్ పథకాలలో భాగంగా మంజూరైన చెక్కులు ఈరోజు కోరుట్ల మండలానికి సంబంధించిన 34 సీఎం రిలీఫ్ ఫండ్ 14 లక్షల 90 వేల 400 రూపాయల విలువగల చెక్కులను, కోరుట్ల పట్టణానికి సంబంధించిన 60 సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు 24 లక్షల 84 వేల రూపాయల విలువగల చెక్కులను మరియు 70 కళ్యాణ లక్ష్మి చెక్కులు అక్షరాల 70 లక్షల ఎనిమిది వేల 120 రూపాయలు విలువగల చెక్కులను మొత్తం ఒక కోటి తొమ్మిది లక్షల 82 వేలా 520 రూపాయల విలువ గల చెక్కులను ఈరోజు కోరుట్ల ఎమ్మెల్యే, క్యాంపు కార్యాలయంలో లబ్ధిదారులకు పంపిణీ చేసిన టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు డాక్టర్ కల్వకుంట్ల సంజయ్, ఈ కార్యక్రమంలో ఎంపీపీ తోట నారాయణ , వైస్ ఎంపీపీ చీటీ స్వరూప వెంకటరావు, జెడ్పిటిసి దారిశెట్టి లావణ్య రాజేష్, మున్సిపల్ చైర్మన్ అన్నం లావణ్య అనిల్ , వైస్ చైర్మన్ గడ్డమీద పవన్, మరియు ఇతర కౌన్సిలర్లు సర్పంచులు ఎంపిటిసిలు డైరెక్టర్లు కో ఆప్షన్ సభ్యులు సింగిల్ విండో చైర్మన్లు డైరెక్టర్లు మరియు టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## ప్రమాదవశాత్తు కాలిపోయిన పత్తి!

### మూడు లక్షలు నష్టం.. ప్రభుత్వం ఆదుకోవాలని బాధితుని వేడుకోలు



దేవరకొండ ,చింతపల్లి అక్టోబర్ 26 వార్త మిర్రర్ : చింతపల్లి మండల పరిధిలోని రాయినిగూడెం గ్రామంలో దూదిమెట్ల శ్రీను రైతు ఇంట్లో ఉన్న సుమారు 50 క్వింటాళ్ల పత్తి మధ్యాహ్నా ఇంట్లో ఎవరు లేని సమయంలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కు గురై తగలబడిపోయినది, గ్రామస్తులు తెలిపిన ప్రకారం మంగళవారం దూదిమెట్ల శ్రీను కుటుంబ సభ్యులు ఎప్పటిలాగే పొలం పనుల నిమిత్తము తమ బావి దగ్గరికి వెళ్ళగా ,మధ్యాహ్నా సమయంలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కు పత్తి తగలబడుతుండగా ఇంటి పక్కన ఉన్నటువంటి గ్రామస్తులు గమనించి, ఇంట్లో పొగలు వస్తుండడంతో వెళ్లి చూడగా , పత్తి కాలిపోవుతుండడంతో అరుపులు, కేకలు వేయడంతో గ్రామంలో ఉన్నటువంటి ఇరుగు పొరుగు వారు అందరూ కలిసి నీళ్లతో మంటలు ఆర్పే ప్రయత్నం చేశారు. కానీ అప్పటికే ఇంట్లో పొగ కూడిన మంటలు భీకరంగా కమ్ముకున్నాయి, మంటలు ఆర్పడానికి గ్రామస్తులు సహాయక చర్యలు చేపట్టగా, ఇంటి మొత్తం దట్టమైన పొగలు కమ్ముకోవడంతో సహాయ చర్యలకు అంతరాయం కలిగింది. అయినా సరే గ్రామస్తులు అందరూ కలిసి మంటలు ఆర్పి అదుపులోకి తీసుకొచ్చారు. కానీ అప్పటికే జరగవలసిన నష్టం జరిగిపోయి, అప్పటికే 60 శాతం పత్తి కాలిపోవడంతో అమ్మడాని కూడా పనికి రాకుండా పోయి సుమారు మూడు లక్షల రూపాయల నష్టం జరిగిందని దూదిమెట్ల శీను తన ఆవేదనను వెలిబుచ్చారు.

**రేక్కాడితే గాని డొక్కాడని కుటుంబం**

రాయినిగూడెం గ్రామంలో ఉన్నటువంటి దూడిమెట్ల శ్రీను ఇంటిల్లిపాది కాయ కష్టం చేసి పండించిన పత్తిని అకాలంగా బుగ్గిపాలు కావడంతో ఆ కుటుంబం రోడ్డున పడినట్లు అయిందని చింతపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఏర్పుల నరసింహ అన్నాడు. కావున అట్టి కుటుంబాన్ని ప్రభుత్వ పరంగా ఆదుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.



## బైకులు చోరి చేస్తున్న వ్యక్తి అరెస్టు

వార్త మిర్రర్ ప్రతినిధి: పిట్లం : కామారెడ్డి జిల్లా పిట్లం మండల కేంద్రంలో మంగళవారం నాడు బైకులను చోరీ చేస్తున్న వ్యక్తిని పట్టుకున్నట్లు బాన్సువాడ డి.ఎస్.పి జనార్దన్ రెడ్డి తెలిపారు. వివరాలు ఈ క్రింది విధంగా ఉన్నాయి. మంగళవారం నాడు పిట్లం పోలీసులు మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ వద్ద వాహనాలను తనికి చేస్తున్న సమయంలో పెద్ద కొడుపగల్ మండలం బేగంపూర్ తాండకు చెందిన చౌహాన్ సుభాష్ (29) తాను చోరీ చేసిన బైక్ పై రావడంతో, పోలీసులు బైకు కాగితాలు చూపెట్టమనడంతో అతని వద్ద బైకు కాగితాలు లేకపోవడంతో అనుమానం వచ్చి అతనిని విచారించగా బైకులు చోరీ చేసినట్లు ఒప్పుకున్నాడని డి ఎస్ పి తెలిపారు. నిందితుడు గతంలో ఎల్లారెడ్డి ,నిజం సాగర్ మండలాల్లో బైకులను చోరీ చేసినట్లు ఒప్పుకున్నాడని తెలిపారు. నిందితుని వద్ద రెండు బైకులను ఒక సెల్ ఫోను స్వాధీనపరుచుకున్నట్లు అయనా తెలిపారు. నిందితుని అరెస్టు చేసి బాన్సువాడ కోర్టులో హాజరు పరుస్తున్నట్లు డి.ఎస్.పి జనార్దన్ రెడ్డి తెలిపారు.

## నిరుపేద కుటుంబానికి అండగా బిజెపి నాయకురాలు మాజీ జెడ్పీటీసీ జె.యన్ సునీత వెంకట్



వార్త మిర్రర్ ప్రతినిధి, కోరుట్ల 26 : కోరుట్ల మండలం లోని మాదాపూర్ గ్రామంలో ఇటీవలే ప్రమాదవశాస్తు నిరుపేద కుటుంబానికి చెందిన వరికుప్పల వెంకటి– శిరీష ల గుడిసె పూర్తి గా దగ్ధం అవాగ దగ్ధం అయిన గుడిసెను పరిశీలించి వారిని పరామర్శించిన్న బిజెపి కోరుట్ల నియోజకవర్గ నాయకురాలు మాజీ జెడ్పీటీసీ జె.యన్ సునీత వెంకట్ అనంతరం వారి కీ క్వింటల్ బియ్యం ,నూనె డబ్బ , పప్పులు అందించి ఎమ్మార్వో, రాజేష్, కీ ఫోన్ చేసి గవర్నమెంట్ నుంచి రావలసిన తక్షణ సహయం సహకారాలు అందించాలని అలాగే వారికి డబుల్ బెడ్ రూం కట్టించాలని కోరడం జరిగింది వారి వెంట మండల అధ్యక్షులు పంచారి విజయ్, ఈశ్వర్ నగర్ సర్పంచ్ గుగ్గిల తుక్కరాం గౌడ్, కిసాన్ మోర్చ జిల్లా కార్యవర్గ సభ్యులు దశెట్టి గణేష్, బిజెపి సీనియర్ నాయకులు పెండం లింబాద్రి, బర్ల తుక్క రెడ్డి, గంగాధర్, కోరుట్ల రాజ్, సుంచు రణధీర్ తదితరులు ఉన్నారు

# పూలే అంబేద్కర్ చైతన్య స్ఫూర్తే ఆయుధంగా రాజ్యాంగ రక్షణ ఉద్యమాలు

### తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘాల రాష్ట్ర అధ్యక్షులు పేట భాస్కర్



వార్త మిర్రర్ ప్రతినిధి, కోరుట్ల 26 : దేశంలోని ప్రభుత్వరంగ సంస్థలన్నింటిని ప్రయివేటు వ్యక్తులకు దారదత్తం చేస్తున్న కేంద్ర ప్రభుత్వ వైఖరిపై పూలే, అంబేద్కర్ చైతన్య స్ఫూర్తే ఆయుధంగా రాజ్యాంగ రక్షణకు ప్రజా ఉద్యమాలు చేస్తామని తెలంగాణ ప్రజాసంఘాల జేఏసీ,అంబేద్కర్ యువజన సంఘాల కార్యనిర్వాహక కమిటీ రాష్ట్ర అధ్యక్షులు పేట భాస్కర్ తెలిపారు. బుధవారం బుగ్గారం మండల కేంద్రంలోని పోచమ్మ పంక్షన్ హాల్ లో తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం జగిత్యాల జిల్లా అధ్యక్షులు కొంగర పవన్ అధ్యక్షతన జరిగిన మండల సమావేశంలో పాల్గొన్న పేట భాస్కర్ మాట్లాడుతూ భారత నూతన పార్లమెంటు భవనానికి బాబాసాహేబ్ బి ఆర్ అంబేద్కర్ పేరు పెట్టాలని డిమాండ్ చేస్తు ప్రజా ఉద్యమాలు చేయనున్నట్లు పేట భాస్కర్ స్పష్టం చేశారు. టిఎవైఎస్ బుగ్గారం మండల నూతన అధ్యక్షులు గా దూడ జీవన్.తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం (టిఎవైఎస్) బుగ్గారం మండల కమిటీ అధ్యక్షులు గా పట్టాణానికి చెందిన దూడ జీవన్ , ప్రధాన కార్యదర్శి గా నక్క పెద్ది రాజు, ఉపాధ్యక్షులుగా నక్క శంకర్, కోశాధికారిగా ఎర్రం దుబ్బయ్య, ప్రచార కార్యదర్గ బీర్ పూర్ గణేష్ మరియు జిల్లా ప్రధాన కార్యదర్శి గా సిపెల్లి పోశమల్లు, జిల్లా ఉపాధ్యక్షుడు నక్క జితేందర్ లతో పాటు మరో ఆరుగురు కార్యవర్గ సభ్యులను నియమిస్తున్నట్లు టీపీఎస్ జేఏసీ,టిఎవైఎస్ రాష్ట్ర అధ్యక్షులు పేట భాస్కర్ ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజ్యాంగాన్ని రక్షించుకోవడం, దళిత బహుజన ప్రజాసంఘాల అభివృద్ధే లక్ష్యంగా యువతను చైతన్య పరుస్తూ ముందుకు వెళ్లాలని మండలం లోని అన్ని గ్రామాల్లో కమిటీలు వేయాలని ఈసందర్భంగా పేట భాస్కర్ అదేశాలు జారీ చేశారు. ఈ సమావేశంలో టిపిఎస్ జేఏసీ,టిఎవైఎస్ జిల్లా అధ్యక్షులు బొనగిరి మల్లారెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి చుంచు మల్లేశం, జిల్లా ఉపాధ్యక్షుడు మంతేని లక్షణ్, ధర్మపురి,జగిత్యాల నియోజకవర్గ అధ్యక్షులు దూడ భూమయ్య , కొడిపెల్లి సురేష్ జిల్లా నాయకులు దావుల రాకేష్, లింగంపెల్లి లక్షణ్,చిర్ర చందు తదితరులు పాల్గొన్నారు.




## మందోల్ల గూడెంలో గడపగడపకు ప్రచారం



రంగారెడ్డి అర్బన్ వార్తా మిర్రర్ అక్టోబర్ 26 : చౌటుప్పల్ మండలం మందోల్ల గూడెం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పాల్వాయి స్రవంతి గెలుపు కోసం గడపగడపకు ప్రచారం నిర్వహించినట్టు డిసిసి మాజీ కార్యదర్శి నల్ల నరేందర్ రెడ్డి తెలియజేశారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల పైన ప్రజలు దుమ్ము ఎత్తిపోస్తున్నారు ఏ గడపకు వెళ్లిన పెట్రోల్ ధరలపై డీజిల్ ధరలపై గ్యాస్ ధరపై ప్రజలు మండిపడుతున్నారు అని నరేందర్ రెడ్డి తెలిపారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై ప్రజలు తీవ్ర అసంతృప్తితో ఉన్నట్లు తెలుస్తుంది అని అందుకే ఈసారి మునుగోడు లో జరిగే ఎలక్షన్స్ లో కాంగ్రెస్ అభ్యర్థి పాల్వాయి స్రవంతికే అవకాశం ఇస్తున్నట్టు గ్రామ ప్రజలు మూకుమ్మడిగా తెలియజేశారని నరేందర్ రెడ్డి చెప్పారు కాంగ్రెస్ పార్టీ గెలుస్తుందని ఇంతకన్నా నిదర్శనం మరొకటి లేదని గెలుస్తుందని, ప్రచారం నిర్వహిస్తున్నప్పుడు గ్రామ ప్రజల నుంచి భారీ స్పందన వస్తున్నది రోజు రోజుకు స్పందన పెరుగుతున్నది అని నరేందర్ రెడ్డి చెప్పారు ఇన్చార్జ్ షాబాద్ దర్శన్ చప్పిడి దామోదర్ రెడ్డి బోరం వెంకటరెడ్డి నీవూరి మహేందర్ రెడ్డి యాట నాగరాజు యాట ముత్యాలు నీళ్ల రామస్వామి పగిళ్ల మల్లమ్మ పగిలిన పద్మా రెడ్డి యాట గోవర్ధన్ యాట నరసింహ చప్పిడి పద్మ యాట మంజుల పాల్గొన్నారు



## ప్రగతిభవన్‌లో మంత్రి కేటీఆర్‌ను కలిసిన సంస్థాన్ సర్పంచ్ సికిల మెట్ల శ్రీహరి

యాదాద్రి వార్త మిర్రర్ : ప్రగతి భవన్ లో మాజీ ఎమ్మెల్సీ కర్నే ప్రభాకర్ ఆధ్వర్యంలో టిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మంత్రి కేటీఆర్ తో సమావేశమైన నారాయణపూర్ సర్పంచ్ సికీలా మెట్ల శ్రీహరి మునుగోడు ఉప ఎన్నిక ప్రచార శైలి ని నిర్వహించే సభలు సమావేశాల గురించి వివరిస్తున్న సర్పంచ్ శ్రీహరి



## రాష్ట్ర ప్రభుత్వానికి కొమ్ముకాస్తున్న పోలీసు వ్యవస్థ

### బిజెపి రాష్ట్ర నాయకులు దోనూరి వీరారెడ్డి

యాదాద్రి వార్త మిర్రర్ : మునుగోడు ఉప ఎన్నికల్లో పోలీస్ తనిఖీలలో కుట్రపూరితంగా బిజెపి వాహనాలను తనిఖీల పేరుతో వేధిస్తున్నారని అన్నారు దోనూరి వీరారెడ్డి కేవలం బిజెపి వాహనాలనే టార్గెట్ గా సోదాలు చేస్తూ వేధిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దమ్ముంటే అధికార పార్టీ ఎమ్మెల్యేలు మంత్రులను వాళ్ళ వాహనాలను తనిఖీలు చేయాలని డిమాండ్ చేశారు



## కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి గెలుపే ధ్యేయంగా మాజీ ఎంపీపీ కేశవపట్నం రమేష్ ఇంటింటా ప్రచారం

యాదాద్రి వార్త మిర్రర్ : మునుగోడు ఉప ఎన్నికల్లో టిఆర్ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి గెలుపే ధ్యేయంగా ఇంటింటికి వెళ్లి ప్రచారం చేస్తూ తెలంగాణ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ ప్రచారం. భువనగిరి టిఆర్ఎస్ నాయకులు ర్యాకల శ్రీనివాస్ భువనగిరి మండల ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు పల్లెపాటి రవికుమార్ వార్డు సభ్యులు ఎడ్ల దుర్గయ్య నక్క జంగయ్య కోళ్ల నరసింహ ధనమ్మ సురేష్ పాల్గొన్నారు.



## మానవత్వం చాటుకున్న బిజెపి అభ్యర్థి కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి

మర్రిగూడ వార్త మిర్రర్ : మర్రిగూడ మండలం లంకలపల్లి గ్రామవాసి మునుపాటి ముత్తయ్య ప్రాణాపాయ స్థితిలో ఉన్న విషయం తెలుసుకున్న కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి తన వంతు సహాయంగా 3 లక్షల రూపాయలు ఆర్థిక సహాయం చేశారు చెక్కును కుటుంబానికి అందజేసిన వారు. కొల్లూరి శ్రీనివాసరావు. ఎంపీటీసీ ఏర్పుల శేఖర్ యువజన నాయకులు శంకర్ సతీష్ మల్లేష్ పాల్గొన్నారు

# నేతన్నల కులవృత్తిని అవమానించిన టిఆర్ఎస్ ఎమ్మెల్యేకు బుద్ధి చెప్పాలి

### పివి శ్యామ్ సుందర్‌రావు



భువనగిరి వార్త మీరర్ : ఈరోజు బీజేపీ జిల్లా అధ్యక్షులు శ్రీ పివి శ్యాంసుందర్రావు గారు చౌటుప్పల్ పట్టణంలోని బత్తుల నారాయణ ఇంట్లో జరిగిన సంఘటనను తెలుసుకొని వారి ఇంటికి వెళ్లి పరామర్శించడం జరిగింది. అదేవిధంగా శ్యాంసుందర్రావు గారు మాట్లాడుతూ, నారాయణ నేతన్న ఇంటికి టిఆర్ఎస్ ఎమ్మెల్యేలు వచ్చి కులదైవమైనటువంటి మార్కండేయకు సమానంగా కొలిచే మగ్గం పైన కాలుతో తొక్కి మదంతో ఫోటోలకు ఫోజులు ఇచ్చి వైరల్ చేసుకున్న టిఆర్ఎస్ ఎమ్మెల్యే నరేందర్ గారి పైన కఠిన చర్యలు తీసుకోవాలని పివి శ్యామ్ సుందర్ రావు గారు డిమాండ్ చేయడం జరిగింది. అదేవిధంగా ఈ మగ్గాన్ని ఒక యంత్రంగా భావించకుండా వారికి అన్నం పెట్టేటువంటి కన్నతల్లిలాంటి ఒక దేవతగా భావిస్తున్న యంత్రము పైన టిఆర్ఎస్ ఎమ్మెల్యే ఈ విధంగా పాదం మోపడం యావత్తు పద్మశాలీలను కించపరిచిన విధంగా మేము భావిస్తున్నామని తెలిపారు. కాబట్టి వీరిని క్షమించకుండా కఠిన చర్యలు తీసుకోవాలని ఈ టీఆర్ఎస్ ఎమ్మెల్యేల మదాన్ని అనిగిదొక్కాలంటే కేవలం బిజెపికే సాధ్యమైతుందని అందుకుగాను అందరూ ఏకమై రాజగోపాల్ రెడ్డి గారిని అత్యధిక మెజారిటీతో గెలిపించాల్సిందిగా కోరుతున్నామని తెలిపారు... ఈ కార్యక్రమంలో జిల్లా ఇన్చార్జి నందకుమార్ యాదవ్ గారు, రచ్చ శ్రీనివాస్ గారు, పిట్టల అశోక్ గారు, వనం ధనుంజయ గారు, నేత శ్రీనివాస్, చింతల రామకృష్ణ గారు, ఏలూరి శ్యామ్ గారు మరియు తదితరులు పాల్గొన్నారు..

## మునుగోడు ప్రచారంలో మహేశ్వరం నియోజకవర్గ నాయకులు

### టిఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమానికా మీ ఓటు అసమర్థ బీజేపీ సంక్షోభానికా?. మీ ఓటు: కప్పాటి పాండురంగా రెడ్డి



రంగారెడ్డి జిల్లా. హస్తినాపురం వార్త మిర్రర్ అక్టోబర్ 26 : మునుగోడు ఉపెన్నికలో కేసీఆర్ నేతృత్వంలోని టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డికి ఓటు వేయాలంటూ నాంపల్లి మండలం పసునూరులో రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ కప్పాటి పాండురంగా రెడ్డి మహేశ్వరం నియోజకవర్గ కార్యనిర్వాహక కార్యదర్శి అందుగుల సత్యనారాయణ,కౌన్సిలర్ మహమ్మద్ శంషోద్దిన్,జైపాల్ రెడ్డి ఎలుగొండ పద్మ,ఇట్లూరు గీత ఇంజమూరి రామచంద్రారెడ్డి,జంగయ్య జీ.రామగుప్తా,బండ నర్సింహ,మైపాల్ రెడ్డి,మోహన్,వెంకటేష్, భిక్షపతి తదితరులతో కలసి ఓటర్లను అభ్యర్థించారు. ప్రచారంలో భాగంగా పాండురంగా రెడ్డి మాట్లాడుతూ..దేశంలో ఏ రాష్ట్రంలో అమలు చేయలేనన్ని పథకాలు తెలంగాణ రాష్ట్రములో ప్రవేశ పెట్టి,అమలు చేస్తున్న కేసీఆర్ నేతృత్వంలో టిఆర్ఎస్ ప్రభుత్వానికా నరేంద్ర మోడీ పాలనలో దేశం సంక్షోభానికా గురిచేస్తున్న బీజేపీ పార్టీకా అని పాండురంగా రెడ్డి అన్నారు. రాష్ట్ర అభివృద్ధిని బీజేపీ నాయకులు అడ్డుకుంటూన్నారని. ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశ పెట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాల వల్ల సంతోషంగా ఉన్నాం అని. కేసీఆర్ అమలు చేస్తున్న రైతు సంక్షేమ పథకాల వల్ల రైతన్నలు గుండె మీద చెయ్యి వేసుకొని ధైర్యంగా వ్యవసాయం చేయగలగుతున్నామని. రైతు బంధు, రైతు బీమా లాంటి పథకాలతో రైతన్నలకు అండగా నిలుస్తున్న సీఎం కేసీఆర్ నేతృత్వంలోని టిఆర్ఎస్ కు ఓటు వేసి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డిని గెలిపించాలని కోరారు

## రాజగోపాల్‌రెడ్డి గెలుపుతోనే మునుగోడు అభివృద్ధి: వంగ మధుసూదన్‌రెడ్డి

రంగారెడ్డి జిల్లా. హస్తినాపురం వార్త మిర్రర్ అక్టోబర్ 26 : మునుగోడు నియోజకవర్గం ఉప ఎన్నికలో బిజెపి అభ్యర్థి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఘనవిజయంతోనె నియోజకవర్గం అభివృద్ధి సాధ్యపడుతుందని చంపాపేట్ డివిజన్ కార్పొరేటర్ వంగ మధుసూదన్ రెడ్డి అన్నారు చంపాపేట్ డివిజన్ పరిధిలోని కర్మన్ ఘాట్ బిజెపి కార్యాలయంలో డివిజన్ పార్టీ అధ్యక్షులు పోరెడ్డి రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మునుగోడు ఓటర్ల ఆత్మీయ సమ్మేళనానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు ఈ సందర్భంగా చంపాపేట్ డివిజన్ కార్పొరేటర్ వంగా మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ మునుగోడు లో జరిగే ఎన్నికలు తెలంగాణ రాష్ట్ర భవిష్యత్తుకు ముడిపడి ఉన్నాయన్నారు రాజగోపాల్ రెడ్డి రాజీనామాతో టిఆర్ఎస్ పార్టీ నాయకుల గుండెల్లో దడ మొదలైందిని రాష్ట్రంలో అమలు అవుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలు యుద్ధ ప్రాతిపదికన మునుగోడు ప్రజలకు అందిస్తున్నారు ఈ విషయాన్ని నగరంలోని మునుగోడు ఓటర్లు గుర్తుపెట్టుకుని రాజగోపాల్ రెడ్డి కమలం పువ్వు గుర్తు మీద ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ నాయకులు నగేష్ వెంకటయ్య శ్రీరాములు మల్లయ్య యాదయ్య శివ సురేష్ సందీప్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు





## మునుగోడు ఎలక్షన్‌లో టిఆర్ఎస్ పార్టీదే గెలుపు ఖాయం

### టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోలీ శ్రీనివాసరెడ్డి

వార్త మిర్రర్ న్యూస్ నారాయణపూర్ : నాగర్ కర్నూలు జిల్లా నారాయణపూర్ లో టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోలి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఆసరా పింఛన్లు షాదీ ముబారక్ దళిత బంధు రైతుబీమా కెసిఆర్ కిట్టు వంటి ఎన్నో సంక్షేమ పథకాలు వల్ల ప్రజలు లబ్ధి పొందుతున్నారు మునుగోడు ఎలక్షన్లో టిఆర్ఎస్ పార్టీదే గెలుపు ఖాయమని టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోలీ శ్రీనివాస్ రెడ్డి విలేకరుల సమావేశంలో తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు శివ సుభాష్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

## మునుగోడు ఉప ఎన్నికల్లో ప్రచారంలో పాల్గొన్న బీఎస్పీ పార్టీ దేవరకొండ అసెంబ్లీ ఇంన్చార్జీ రామావత్ రమేష్ నాయక్

నాంపల్లి అక్టోబర్ 26 వార్త మిర్రర్ : మునుగోడు ఎన్నికల్లో ప్రచార భాగంగా బుదవారం నాడు నాంపల్లి మండలంలో రాందాస్ తండ, జాన్ తండ, రాయిని కుంట తండ లో బహుజన్ సమాజ్ పార్టీ అభ్యర్థి అందోజు శంకరాచారి గెలుపు సాధనకై కృషి చేయాలి మీ అమూల్యమైన ఓటును ఏనుగు గుర్తుకు వేసి గెలిపించాలని బహుజన్ సమాజ్ పార్టీ దేవరకొండ అసెంబ్లీ ఇంచార్జీ రామావత్ రమేష్ నాయక్ మాట్లాడుతూ వాళ్ళకు అర్థమయ్యే అదేవిధంగా డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ సార్ గురించి ఆయన చేసిన సేవలు కార్యక్రమాలు వివరిస్తూ డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ సార్ తెలంగాణ అడిషనల్ డీజీపీ పదవి ఆరున్నర సంవత్సరాలు ఉండగానే రాజీనామా చేశారు అని చెప్పుతూ ఈ తెలంగాణలో దొరల రెడ్ల అరాచక పాలన అరికట్టడానికి బహుజన రాజ్యాధికారం కోసం ముఖ్యంగా తెలంగాణలో కుటుంబ పాలనకు బహుజనులు బలైపోతున్నారు అని తన ఉన్నతమైన పదవిని ఈ రాజీనామా చేయడం జరిగింది తెలంగాణలో గురుకులాల సెక్రటరీగా వందల మంది విద్యార్థులను ఉన్నంత స్థాయిలో ఉంచారు అదేవిధంగా ఎక్కడో అడవిలో ఉండే మారుమూల గ్రామం లో అగ్గిపెట్టె దొరక నటువంటి గ్రామా నుండి ఒక గిరిజన బిడ్డను మాలావత్ పూర్ణ పర్వతాల పైకి ఎక్కించి ప్రపంచ రికార్డు కొట్టించిన ఘనత డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అని ఉన్నారు... ఇక టిఆర్ఎస్ ఎమ్మెల్యేలకు పోడు భూములు కనిపిస్తే చాలు కంటి చూపు మేరలో ఆక్రమిస్తున్నారు మునుగోడులో నియోజకవర్గంలో రోడ్ల దుస్థితి దయనీయంగా ఉంది



గడిచిన 75 ఏళ్లలో పందికొక్కుల పాలన జరిగింది అని మిత్రులారా ఇవన్నీ పోవాలంటే బహుజన్ సమాజ్ పార్టీ అభ్యర్థి అందోజు శంకరాచారి ని గెలిపించి మన పిల్లలను ఒక డాక్టర్ను ఒక ఇంజనీరు ఒక పైలెట్ ను అదే విధంగా మన గ్రామాలను బహుజన రాజ్యంలో బాగు చేసుకుందామని అన్నారు ఈ కార్యక్రమంలో బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పసుపుల రామకృష్ణ , నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షులు అంతటి నాగన్న ఉపాధ్యక్షులు కోత్తపల్లి కూమార్ పీఏ పల్లి మండల కన్వీనర్ గోలి శశిధర్, మహేష్, నాగరాజు రాము తదితరులు ఉన్నారు.

## పాల్వాయి స్రవంతి గెలవడం ఖాయం

### టిపిసిసి నాయకులు కేతావత్ భీల్యా నాయక్

మర్రిగూడ అక్టోబర్ 26 వార్త మిర్రర్ : మునుగోడు నియెజకవర్గం ఉప ఎన్నికల్లో భాగంగా మర్రిగుడ మండల పరిధిలో లేంకలపల్లి 253,252, బూత్ ప్రచారం నిర్వహించిన దేవరకొండ కాంగ్రెస్ నాయకులు కేతావత్ భీల్యా నాయక్ మునుగోడు నియెజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పాల్వాయి స్రవంతి గెలుపు ఖాయం అని అయన అన్నారు. ఈ మునుగోడు ప్రజలు కాంగ్రెస్ పార్టీ పాలననే కోరుకుంటున్నారని, యువజన నాయకులు తో కలిసి భారత్ జోడొ యాత్ర గురించి వివరిస్తూ ప్రచారం ముమ్మరం చేశారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ మర్రిగూడ మండల ఇంచార్జీ కోర్ర రాంసింగ్ నాయక్,తిరుమని అంజయ్య, దేవదాసు,పగిళ్ళ యాదయ్య,క్రీష్ణయ్య, నర్సింహ్మ, రంజీత్,మెతిరాం, జైపాల్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.



# మునుగోడులో టీఆర్ఎస్ విజయం ఖాయం



## బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోలి శ్రీనివాస్ రెడ్డి

కల్వకుర్తి వార్త మిర్రర్ న్యూస్ అక్టోబర్ 26 : కల్వకుర్తి నియోజకవర్గం లో నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో తెరాస రాష్ట్ర నాయకులు గోలి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ మునుగోడు ఉప ఎన్నికలలో బాగంగా టిఆర్ఎస్ పార్టీ జోరు సాగుతుంది.ప్రతి గడపగడపకు చేరుకుంటున్న కార్యకర్తలకు స్వాగతం పలుకుతూ మా పెద్ద కొడుకు కేసీఆర్ అంటూ అవ్వ, మేనమామ అంటూ నవ వధువు,కెసిఆర్ కిట్టు పంపే మా తోబుట్టువు చంద్రశేఖరుడు అంటూ,బాలింతలు కేసీఆర్ సార్ మా భరోసా అంటూ, వికలాంగులు మా ఆత్మ బంధువు కేసీఆర్ అంటూ రైతన్నలు గీత చేనేత సబ్బండ వర్గాల ప్రజలు చేయూతను అందిస్తున్న ఉద్యమ నేత బంగారు తెలంగాణ కేసీఆర్ అంటూ జై తెలంగాణ జై కేసీఆర్ నినాదాలతో మార్మోగుతున్న మునుగోడు ఈ కార్యక్రమంలో ఆమనగల్లు మార్కెట్ కమిటీ డైరెక్టర్ సుభాష్,ఉపసర్పంచుల సంగం అధ్యక్షుడు గుమ్మకొండ రాజు,ఆమనగల్లు మున్సిపాలిటీ కార్యదర్శి వడ్డే మోని శివకుమార్,కిరణ్, సతీష్,గోపి,మహేష్,రఘు శివ, తదితరు పాల్గొన్నారు.

# "గీత" రాత మారాలంటే.. టిఆర్ఎస్ రావాలంతే..

## మంత్రులు గంగుల కమలాకర్, శ్రీనివాస్ గౌడ్



సంస్థాన్ నారాయణపురం.వార్త మిర్రర్ : తెలంగాణలో గీతా కార్మికుల కొరకు ప్రభుత్వం అన్ని విధాలుగా తోడుంటు గీత రాత మారాలంటే మునుగోడులో టిఆర్ఎస్ జెండా ఎగరాలి అని మంత్రులు గంగుల కమలాకర్, తనసాని శ్రీనివాస్ గౌడ్ లు అన్నారు.మండల కేంద్రంలోని రాఘవేంద్ర ఫంక్షన్ హల్ లో బుధవారం జరిగిన గౌడ ఆత్మీయ సభలో వారు మాట్లాడారు.ఏనాడు మునుగోడు ప్రయోజనాల కోసం ముఖ్యమంత్రిని కలవకుండా, అడగకుండా ఉన్న వ్యక్తి మళ్లీ పోటీ చేస్తున్నాడని విమర్శించారు.గౌడన్నల అభివృద్ధికి కోసం ఎనలేని కృషి చేస్తున్న ప్రభుత్వం తెరాస అన్నారు. ఓట్లేసి గెలిపిస్తే తమ హక్కుల కోసం పోరాడుతాడని చేతికి కత్తి ఇస్తే మధ్యలో వదిలేసి పారిపోయిన వ్యక్తి రాజగోపాల్ రెడ్డి అన్నారు. ప్రజా సమస్యలు ఒక్కనడన్న పట్టించుకొని వ్యక్తి తన స్వార్ధ రాజకీయాల కోసం రూ.18 వేల కోట్లకు అమ్ముడు పోయాడని ఆరోపించారు. దేశంలో ఎక్కడా లేని విధంగా సీఎం కేసీఆర్ పాలన కొనసాగిస్తున్నాడని తెలిపారు. గతంలో బిడ్డ పెళ్లి కోసం తోడ బుట్టిన అన్నను అడిగినా సాయపడలేదనీ నేడు సీఎం కేసీఆర్ కల్యాణ లక్ష్మి ఇచ్చి ఆదుకుంటున్నాడని తెలిపారు. వెనుకబడిన బిడ్డల భవిష్యత్తు బాగుండాలని వెయ్యికి పైగా గురుకులాలతో ప్రపంచస్థాయి విద్యను అందిస్తున్నాడని పేర్కొన్నారు. సంక్షేమం, అభివృద్ధి ఏడేండ్లుగా పాలన సాగిస్తున్న కేసీఆర్ సర్కారుకు మన మందరం అండగా ఉండాలని కోరారు. కర్ణాటక నారాయణగురు శక్తి పీఠాధిపతి, ఆర్య ఈడిగ రాష్ట్రీయ మహామండలి జాతీయ అధ్యక్షుడు ప్రణవానంద స్వామీజీ మాటడారు కర్ణాటకలో కల్లును నిషేదించి తమకు కులవృత్తే లేకుండా చేసిన అక్కడి ప్రభుత్వం ఇప్పటికీ తమకు అన్యాయమే చేస్తుంటే తెలంగాణ ప్రభుత్వం మాత్రం ఇక్కడి గౌడ కులస్థులకు అన్ని విధాలా అండగా ఉంటుందని కర్ణాటక నారాయణగురు శక్తి పీఠాధిపతి,ఆర్య ఈడిగ రాష్ట్రీయ మహామండలి జాతీయ అధ్యక్షుడు ప్రణవానంద స్వామీజీ తెలిపారు.మండల కేంద్రంలో గౌడ ఆత్మీయ సమ్మేళన కార్యక్రమానికి ఆయన హాజరై మాట్లాడారు 15 రాష్ట్రాలలో వివిధ సామాజిక వర్గాల పేరిట ఉన్న గౌడ కులస్తుల కుల వృత్తి మాత్రం కల్లు గీత అని అన్నారు. కర్ణాటకలో కల్లు నిషేదించి రేణుక ఎల్లమ్మ దేవికి నైవేద్యం లేకుండా చేశారనీ, తమ సామాజిక వర్గానికి చెందిన కుల వృత్తి గుర్తింపును గల్లంతు చేశారని వెల్లడించారు. కర్ణాటక ప్రభుత్వ తీరును నిరసనగా మంగళూరు నుంచి బెంగళూరు వరకు 658 కిలో మీటర్లు మేర పాదయాత్ర చేయనున్నట్టు పేర్కొన్నారు. తెలంగాణాలో గౌడ భవనం కోసం రూ.500 కోట్ల విలువైన స్థలం, రూ. 5 కోట్ల నిధులు, ఈత చెట్లపై పన్ను రద్దు, గౌడ కులస్థులకు రూ. 5 లక్షల బీమా, పింఛను వంటి పథకాలు కల్లు గీత కార్మికులను ఎంతగానో ప్రోత్సహిస్తున్నాయని అన్నారు.ఈ కార్యక్రమంలో నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే మర్రి జనార్ధన్ రెడ్డి,, మాజీ ఎమ్మెల్సీ కర్నె ప్రభాకర్, ఎంపీపీ గుత్తా ఉమాదేవి, జడ్పీటీసీ సభ్యురాలు వీరమల్ల భానుమతి,గౌడ సంఘం అధ్యక్షుడు పాలకూర్ల యాదయ్య,నీళ్ల నర్సింహ,గంగపురం శ్రీరాములు, మొగుదాల సత్తయ్య,పందుల యాదగిరి,వీరమల్ల వెంకటేశం గౌడ్,నీళ్ల ముత్యాలు,నీళ్ల గాలయ్య, నీళ్ల లింగస్వామి, తెరాస నాయకులు పాల్గొన్నారు.

# టిఆర్ఎస్ కుటుంబ పాలనకు మునుగోడు నియోజకవర్గం ప్రజలు ఓటుతో బుద్ధి చెప్తారు

## ఇంటింటి ప్రచారం లో ఈటల జమున

వార్తా మిర్రర్, నిఘా ప్రతినిధి : టిఆర్ఎస్ కుటుంబ పాలనకు మునుగోడు నియోజకవర్గం ప్రజలు ఓటుతో బుద్ధి చెప్తారని మాజీ మంత్రి హుజురాబాద్ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ సతీ మణి ఈటల జమున తెలిపారు. మునుగోడు నియోజకవర్గం ఉప ఎన్నికల ప్రచారంలో భాగం గా బుధవారం నారాయణపురం గ్రామంలోని 96 బూతులో బిజెపి నాయకుడు చిలువేరు జంగ య్య ఆధ్వర్యంలో ఇంటింటికి తిరిగి కమలం పువ్వు గుర్తుకు ఓటు వేయాలని ఓటర్లను అభ్యర్థి ంచారు. ఈ సందర్భంగా జమున మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమాన్ని అడ్డుపెట్టుకొని అధికా రంలోకి వచ్చిన కెసిఆర్ టిఆర్ఎస్ ని కుటుంబ పార్టీగా మార్చాడని తెలిపారు. కేటీఆర్ రాష్ట్రం లో ఏ నియోజకవర్గం లేనట్లు మునుగోడు నియోజకవర్గం ని దత్త కు తీసుకుంటామని చెప్ప డం ఆయనకు ఓటమి భయం పట్టుకుందని తెలిపారు. టిఆర్ఎస్కు ఓటమి భయం లేకపోతే ఇంతమంది ప్రజా ప్రతినిధులు మునుగోడు నియోజకవర్గంలో ఏం పని చేస్తున్నారు ప్రశ్నిం చారు. టిఆర్ఎస్ కు రోజులు దగ్గర పడ్డాయని వారిని నమ్మే పరిస్థితిలో మునుగోడు నియోజక వర్గం ప్రజలు లేరని గుర్తు చేశారు. మూడో తేదీన మూడో నెంబర్ సీరియల్ పై ఓటు వేసి బిజెపి అభ్యర్థిని గెలిపించాలని జమున కోరారు.






## మునుగోడు ఉప ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న కార్పొరేటర్ రాజ్యలక్ష్మి

వార్తా మిర్రర్, మల్కాజ్గిరి : మునుగోడు ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధ వారం చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలోని రాంనగర్ మరియు వినాయక నగర్ లో మల్కాజ్గిరి వినాయక నగర్ డివిజన్ బిజెపి కార్పొరేటర్ క్యానం రాజ్యలక్ష్మీ, మేడ్చల్ మల్కాజ్గిరి అధ్యక్షులు పన్నాల హరీష్ రెడ్డి తో కలిసి బిజెపి అభ్యర్థిని గెలిపించాలని ఇంటింటికి తిరిగి ప్రచారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో వినాయక నగర్ డివిజన్ అధ్యక్షులు ఓం ప్రకాష్, మహిళా అధ్యక్షురాలు సుశీల, ఆకారం సాయి, సురేష్, స్థానిక బిజెపి కార్యకర్తలతో కలిసి ముమ్మరముగా ప్రచారం చేయడం జరిగింది. ఇక్కడ నివసిస్తున్న వారందరూ కూడా బిజెపికి ఓటు వేస్తామని హామీ ఇవ్వడం జరిగింది. రాజగోపాల్ రెడ్డి గారు మాకు ఎంతో సహాయము చేశారని తప్పకుండా ఆయనకే ఓటు వేసి గెలిపించుకుంటాము అని చెప్పడం జరిగింది.




## మునుగోడు నియోజకవర్గ ఉప ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న టిపిసిసి ప్రతినిధి,కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు నర్సారెడ్డి భూపతిరెడ్డి

వార్త మిర్రర్ అక్టోబర్ 26 కుత్బుల్లాపూర్ నియోజకవర్గం : మునుగోడు నియోజకవర్గ ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా ఈ రోజు మర్రిగూడ మండలంలో రాష్ట్ర కిసాన్ కాంగ్రెస్ చైర్మన్ సుంకేట అన్వేష్ రెడ్డి మరియు ఎడవెల్లి కృష్ణ తో కలిసి ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న టిపిసిసి ప్రతినిధి,కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు నర్సారెడ్డి భూపతిరెడ్డి ఈ సందర్భంగా నర్సారెడ్డి భూపతిరెడ్డి మాట్లాడుతూ పాల్వాయి స్రవంతి హస్తం గుర్తుపై అందరూ ఓటు వేసి రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలకు తగిన గుణపాఠం చెప్పాలని, డబ్బు అహంకారంతో విర్రవీగుతున్న రెండు పార్టీల అభ్యర్థులకు బుద్ధి చెప్పి కాంగ్రెస్ పార్టీ ని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేసారు,ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు ఆనంద్ రావు, నర్సింహా గౌడ్, వెంకటేష్,శ్రీకాంత్ మరియు గ్రామస్థులు అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగింది.



## మునుగోడు జనం బిజెపి వైపే చూస్తోంది : ఈటెల జమున

సంస్థాన్ నారాయణపురం. వార్త మిర్రర్ : మునుగోడు జనం టిఆర్ఎస్ వైపు చూస్తోంది అని హుజురాబాద్ ఎమ్మెల్యే ఈటెల రాజేందర్ సతీమణి ఈటెల జమున అన్నారు. మునుగోడు ఉప ఎన్నికల్లో భాగంగా మండల కేంద్రంలో ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు ఆడపడుచులు ఆమెకు మంగళ హారతులతో బొట్టు పెట్టి స్వాగతం పలికారు అనంతరం గడపగడపకు తిరుగుతూ గులాబీ పువ్వు ఇచ్చి పువ్వు గుర్తు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలకు గుర్తును అభ్యర్థించి కోరారు. ఆమె మాట్లాడుతూ కెసిఆర్ ప్రభుత్వం చేసే కుట్రలను తరిమికొట్టే విధంగా మునుగోడులో ప్రజలు బిజెపి జెండా ఎగరవేయాలని అన్నారు,ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు సురపల్లి శివాజీ,బద్దం యాదయ్య, ఉప్పల లింగస్వామి, కోనురెడ్డి నరసింహ,ఉప్పరగోని సంజీవ, సంగిశెట్టి లక్ష్మీనారాయణ, రాచకొండ గిరి,ఉప్పల నాగరాజు,సురపల్లి జోహార్,గొల్లురి యాదగిరి,పల్లె ఆనంద్,అచ్చిని ప్రవీణ్ ,బచ్చనగోని కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు




## మునుగోడు ఓటర్ల దుస్థితి. ! ప్లేట్లు లేక అట్ట ముక్కపై అన్నం తింటున్న ఓటర్లు.



యాదాద్రి వార్త మిర్రర్ : మునుగోడు ఉపఎన్నిక లో నగరంలో ఓట్ల కోసం కుల సంఘాల ఆత్మీయ సమ్మేళనాలు ఏర్పాట్లు చేసి కనీస ఏర్పాట్లు చేయలేని నాయకులు హైదరాబాద్ మన్నెగూడ లో టిఆర్ఎస్ పార్టీ యాదవ సంఘం ఆత్మీయ సమ్మేళనంలో ప్లేట్లు లేక అట్ట ముక్కల పై. అన్నం తింటున్న మునుగోడు ఓటర్లు. ఓటరుకు కనీస సౌకర్యాలు చేయలేని పార్టీలు నాయకులు ఓట్లు అడగడం సిగ్గుచేటు.



## "కమలం " కలుపు మొక్క" మునుగోడు గడ్డమీద మొలవనివ్వం. !

### మునుగోడు స్వాతంత్ర అభ్యర్థుల ప్రకటన. కందండి మణిపాల్‌రెడ్డి

యాదాద్రి వార్త మిర్రర్ : మునుగోడు ఉప ఎన్నిక ఒక వ్యాపారవేత్త వల్ల వచ్చిందని. ఈ మునుగోడు గడ్డమీద బిజెపి గెలవడం సాధ్యపడదని బిజెపిని ఓడించి తీరుతామని. మునుగోడు ఉప ఎన్నిక స్వాతంత్ర అభ్యర్థుల ప్రకటించారు ఈ మునుగోడు గడ్డమీద కమలం కలుపు మొక్కని మలవనీయమని ప్రతిజ్ఞ చేశారు. అన్ని మండలాలు తిరుగుతూ బిజెపికి అవకాశం ఇవ్వొద్దని ప్రజలకు వివరిస్తున్నారు

## మంత్రితో కలిసి ప్రచారంలో పాల్గొన్న నీళ్ల లింగస్వామి గౌడ్



సంస్థాన్ నారాయణపురం. వార్త మిర్రర్ : మండల కేంద్రంలో గౌడ ఆత్మీయ సమ్మేళనం రాఘవేంద్ర ఫంక్షన్ లో నిర్వహించగా మంత్రి గంగుల కమలాకర్ తో టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నీళ్ల లింగస్వామి గౌడ్ ప్రచారంలో పాల్గొని టిఆర్ఎస్ పార్టీని మునుగోడు గడ్డమీద అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేస్తు ప్రచారం కొనసాగించారు.అనంతరం గౌడ సమావేశంలో పాల్గొన్నారు



## మర్రిగూడలో విస్తృతంగా కాంగ్రెస్ ప్రచారం

మర్రిగూడ అక్టోబర్ 26 వార్త మిర్రర్ : మునుగోడు ఉప ఎన్నికల్లో భాగంగా బుదవారం నాడు రేవంత్ రెడ్డి కి మద్దతుగా యూవజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో మర్రిగూడ మండలం రాజపేట తండా,వట్టిపల్లి దళిత కాలనిలో దేవరకొండ మాజీ ఎమ్మెల్యే బాలునాయక్ సూచన మేరకు మునుగోడు నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి పాల్వాయి స్రవంతి రెడ్డి గెలుపును ఆకాంక్షిస్తూ ఇంటింటికి కాంగ్రెస్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పాల్గొన్న యూవజన కాంగ్రెస్ మర్రిగూడ ఈ కార్యక్రమంలో కో ఆర్డీనేటర్ కొర్ర రాంసింగ్ నాయక్.స్థానిక నేతలు నర్సిరెడ్డి. వెంకట్ రెడ్డి. భిక్షపతి గౌడ్. యూవజన కాంగ్రెస్ నేతలు మల్లేష్ యాదవ్.వెంకట్.కిరణ్.రాజు నాయక్.క్రాంతి కుమార్.శివ.సాయి.అబ్బాస్. సల్మాన్. మహేష్ రెడ్డి.తదితరులు పాల్గొన్నారు




## తెరాస గెలుపు.. మునుగోడు అభివృద్ధికి మలుపు

### భువనగిరి టిఆర్ఎస్ నేత ర్యాకల శ్రీనివాస్

మునుగోడు ఎన్నికల ప్రచారంలో భాగంగా ప్రజలను ఉద్దేశించి ర్యాకల శ్రీనివాస్. మీడియాతో మాట్లాడుతూ 24 గంటల ఉచిత కరెంటు కావాలంటే టీఆర్ఎస్‌కు ఓటు వేయాలని, 6 గంటల కరెంటు కావాలంటే బీజేపీకి వేయాలి. వంట గ్యాస్ 400 నుంచి 1,200 చేసినందుకు పెట్రోల్, డీజిల్ రేట్లు విపరీతంగా పెంచింది కేంద్రంలోని బీజేపీ సర్కారు కాదా వాళ్లకు ఓటేద్దామా లేదా రాష్ట్రంలో గడపగడపకు సంక్షేమ పథకాలు అం దజేస్తున్న, రాష్ట్రా ప్రభుత్వాన్ని మద్దతు ఇద్దామా. అభివృద్ధి చేయాలంటే టీఆర్ఎస్‌తోనే సాధ్యమవుతుంది ఎవరు ఎన్ని గిమ్మిక్కులు చేసినా నమ్మి మోసపోవద్దు. అని అన్నారు



కలలు ప్రతి ఒక్కరూ కంటారు. దాన్ని నెరవేర్చుకునే క్రమంలో చాలా అడ్డంకులను ఎదుర్కోవాలన్న విషయం అందరికీ తెలుసు. కానీ చాలా మంది తొలి అడ్డంకి వద్దే నిరుత్సాహపడి తమ కలను వదులుకుంటారు. ఇంకా కొంత మంది తమ కలని ఎలాగైనా సాధించాలని పట్టుదలతో ప్రయత్నించి సాధిస్తారు. అలాంటి కోవకు చెందిన ఒక యువకుడు గురించి తెలుసుకోవాల్సిందే. అతనే 'సుమంత్ బొర్రా'. తన స్వస్థలం వరంగల్, కానీ అతని కుటుంబం హైదరాబాద్లో సెటిల్ అయ్యింది. సుమంత్ సాఫ్ట్వేర్ ఇంజనీర్గా జాబ్ చేస్తున్నాడు. జాబ్ మాత్రమే కాకుండా పాటలు కూడా పాడతాడు. ఇప్పటికే ఎన్నో పాటలు పాడాడు.



# సంగీత సోపానం





తన సంగీతంతో ఎంతో మంది అభిమానులను సంపాదించాడు. చిన్నప్పటి నుంచి తనకు పాటలు పాడటం అంటే చాలా దానినే కెరీర్ ఇష్టం. ఎంచుకోవాలనుకున్నాడు. కానీ తల్లిదండ్రులు మాత్రం ముందు ఇంజనీరింగ్ పూర్తి చేసి ఉద్యోగం తెచ్చుకో, ఆ తర్వాత నీకు ఇష్టమైన సంగీతంలో రాణించమని అన్నారు. ఇంజనీర్ ఉద్యోగం చేస్తూనే తన కలను నెరవేర్చుకునే దిశగా అడుగులు వేశాడు సుమంత్ బొర్రా కృషి చేస్తే ఏదైనా సాధిస్తాం అన్న విషయాన్ని సుమంత్ నిరూపించాడు. ఒకవైపు ఉద్యోగం చేస్తూనే పాటలు కూడా పాడేవాడు. అలా ఇప్పటివరకు 100కు పైగా ప్రదర్శనలు ఇచ్చాడు. ఇంజనీర్ గా ఉద్యోగం చేస్తూనే తనకంటూ ఒక ప్రత్యేక గుర్తుంపు కోసం కొత్త కొత్త పాటలు పాడుతూ సంగీత ప్రపంచంలో తనదైన మార్క్ ఏర్పరుచుకుంటున్నాడు. ఇందు కోసం తనకు ఎంతో సన్నిహితుడైన వెంకటేష్ ఉప్పాలతో కలిసి ఎన్నో సరికొత్త పాటలను స్వరపరుస్తున్నాడు. 10 ఏళ్ల వయసు నుంచే స్కూళ్ల ప్రారంభించా. కూడా కల్చరల్ 'నేను పాడటం ప్రోగ్రామ్స్ లో పాటలు పాడేవాడిని. కానీ పాటలు పాడటం నా జీవితంలో నాకెరీర్గా మారుతుందని నేనెప్పుడూ ఊహించలేదు. నేను ఎలక్ట్రానిక్స్ మరియు కమ్యూనికేషన్ ఇంజనీరింగ్, లవ్లీ ప్రొఫెషనల్ యూనివర్సిటీ నుండి పట్టభద్రుడయ్యాను. గ్రాడ్యుయేషన్ పూర్తయ్యాక నా కెరీర్కు సంబంధించి కీలక నిర్ణయం తీసుకోవాల్సి వచ్చింది. అప్పుడు నాకు సంగీతం అంటే ఆసక్తి ఉందని, దాన్ని కెరీర్ చేసుకోవాలనుకుంటున్నానని నా తల్లిదండ్రులకు చెప్పాను. కానీ వారు మాత్రం ముందు ఇంజనీరింగ్ చేసి, కెరీర్లో నీ కాళ్లపై నువ్వు నిలబడిన తర్వాత అదృష్టాన్ని పరీక్షించుకో అన్నారు. కానీ వారెప్పుడూ కూడా సంగీతంపై నాకున్న ఆసక్తికి అడ్డుపడలేదు. నా ఆసక్తి వైపు నేను చేసిన ప్రయాణంలో వారు చాలా సహాయం చేశారు. తరువాత ఉద్యోగం చేస్తూనే మ్యూజిక్ ను కూడా కంటిన్యూ చేశాను. సంగీతంపై నాకున్న ఆసక్తిని నేను అంతే ఉంచుకోగలిగాను. వందల సంఖ్యలో సంగీత పోటీల్లో పాల్గొన్నాను. వాటిలో చాలా వాటిలో గెలిచాను. అయితే ప్రతి రంగంలో ఇబ్బందులు, కష్టాలు తప్పవన్న విషయం నాకు తెలుసు. కానీ ఎక్కడా వెనకడుగు వేయకుండా నా కెరీర్వైపే ప్రయాణం సాగించాను. అందులో భాగంగా ఇండిపెండెంట్ కవర్స్ నిర్మించడంలో ఆదిత్య మ్యూజిక్ తో భాగస్వామ్యం అందుకునే అవకాశం దొరికింది. అయితే ఇప్పుడు ప్రొఫెషనల్గా ఓ సాఫ్ట్వేర్ ఇంజనీర్ని, ఆసక్తి పరంగా లిరికిస్ట్, వోకలిస్ట్ని' అని సుమంత్ బొర్ర చెప్పుకొచ్చాడు.







# నిర్మాణాలు పూర్తయిన బిల్డింగులకు పర్మిషన్ కొరకు దరఖాస్తులు చేసిన మై హోమ్ ఇండస్ట్రీ

**తిరస్కరించిన మేళ్లచెరువు పంచాయితీ కార్యాలయం**

**పర్మిషన్ లేని భవనాలను కూల్చేదెవరు**

**చర్యలకు సాహసించని రెవెన్యూ యంత్రాంగం**

**అయ్యా కలెక్టర్ జర మేళ్లచెరువు మై హోమ్ ఇండస్ట్రీ వైపు చూడరూ**

**నిర్మాణాలను నిలుపుదల చేయాలని అధికారులు ఆదేశించిన ఆగని నిర్మాణాలు**

**నిర్మాణాలు ఫుల్ అనుమతులు నిల్**



హుజూర్ నగర్ అక్టోబర్ 26 వార్త మిర్రర్ ప్రతినిధి : సూర్యాపేట జిల్లా మేళ్లచెరువు మై హోమ్ ఇండస్ట్రీ రోజుకో వివాదంతో అధికారులకు తలనొప్పిగా తయారైంది ఇంత జరుగుతున్న రెవెన్యూ అధికారులు మాత్రం తమ స్థలం ఈ సర్వే నెంబర్లలో ఈ హద్దుల మధ్య కలదని మై హోమ్ ఇండస్ట్రీ నూతనంగా నిర్మిస్తున్న ప్లాంట్ ప్రభుత్వ సర్వే నెంబర్లలో నే ఉంది అంటూ ధైర్యంగా నోరెత్తి చెప్పే పరిస్థితుల్లో రెవిన్యూ యంత్రాంగం లేకపోవడం దురదృష్టకరం గతంలో ఉన్న తహశీల్ధార్ రే ప్రస్థుతం కూడా ఇక్కడే పని చేయడం తహశీల్ధార్ పై అధికారులపై కేసులు నమోదు అయినా గురిగింజంతైన నిర్మాణాలను కూడా అడ్డుకోక పోవడం తాత్కాలిక నిర్మాణాలే అంటూ చోద్యం చూస్తూ ఉండడం రెవెన్యూ అధికారులకే చెల్లుబాటు అవుతుంది. ఆర్డీఓ స్థాయి అధికారి నిర్మాణాలను పరిశీలించినా నేటి వరకు వాటిపై ఎలాంటి చర్యలు తీసుకోకుండా కోట్లాది రూపాయల విలువైన స్థలాన్ని మై హోమ్ ఇండస్ట్రీ ఆధీనంలో ఉంచడం పై పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి జిల్లా స్థాయి అధికారి డిపిఓ స్వయంగా పరిశీలన చేసి నిర్మాణాలను నిలుపుదల చేయాలని ఎలాంటి నిర్మాణాలు చేపట్టవద్దని ఆదేశించినా నేటి వరకు నిర్మాణాలు నిలుపుదల చేయకుండా ఉండడం వెనుక ఆంతర్యం ఏమిటో మేళ్లచెరువు ప్రజలకు మేధావులకు అర్థమే కావడం లేదు కలెక్టర్ ఇట్టి విషయంలో నేటి వరకు కలగజేసుకోకుండా ఉండడంపై కూడా పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి ఎటు చూసినా ఒక గ్రామపంచాయతీ వ్యవస్థ మాత్రమే మై హోమ్ ఇండస్ట్రీ కి పర్మిషన్లు ఇవ్వకుండా నిర్మాణాలు చేస్తున్న నిర్మాణాలను ఆపాలని నోటీసులు ఆదేశాలు జారీ చేస్తూ వారు పెట్టిన పర్మిషన్లను తిరస్కరిస్తుంది నూతనంగా నిర్మిస్తున్న నిర్మాణాలకు పర్మిషన్ కావాలని మై హోమ్ ఇండస్ట్రీ యాజమాన్యం ఒకసారి, వారి వారసులు ఒకసారి దరఖాస్తు చేస్తూ నిర్మాణాలు పూర్తి కావడానికి వచ్చిన తరువాత నిర్మాణాలకు పరిమిషన్ ఇయ్యండని ఎన్ని సార్లు దరఖాస్తు చేస్తే ఏం ఉపయోగం తనది కాని సర్వే నెంబర్ల లో మై హోమ్ ఇండస్ట్రీ ఎన్ని నిర్మాణాలు చేపట్టినా గ్రామపంచాయతీ అధికారులు మరియు ప్రజా ప్రతినిధులు దరఖాస్తులను తిరస్కరిస్థున్నారు. మైహోం వారసుడు జూపల్లి రంజిత్ రావుకు పంచాయతీ రాజ్ శాఖ అధికారులు షాకిచ్చారు. ప్రముఖ పారిశ్రామికవేత్త, మైహోం వారసుడు జూపల్లి రంజిత్ తన నూతన భవనం నిర్మాణానికి ఆన్లైన్ ద్వారా చేసుకున్న దరఖాస్తును నిబంధనకు విరుద్ధంగా ఉందని మేళ్లచెరువు గ్రామపంచాయతీ తిరస్కరించింది.లేఅవుట్, డిటిసిపి అప్రూవల్ తీసుకున్న తర్వాత చేపట్టాల్సిన అపార్ట్మెంట్ నిర్మాణ పనులను ఎటువంటి అనుమతులు లేకుండానే వివాదాస్పద భూముల్లో నిర్మాణం పూర్తి చేశారు. నిర్మాణం పూర్తి చేసిన అపార్ట్మెంట్లకు సైతం సిమెంట్ పరిశ్రమ లో భాగంగా చూపించి అనుమతులు కోసం గతంలో చేసుకున్న దరఖాస్తులు తిరస్కరణ గురయ్యాయి.ఇటీవల సర్వేనెంబర్ మార్చిపరిశ్రమ పేరు మీద కాకుండా మైహోమ్ ఎండీ, జూపల్లి వారసుడు రంజిత్ రావు పేరిట నూతన అపార్ట్మెంట్ భవనం నిర్మాణం కోసం ఆన్ లైన్ ద్వారా దరఖాస్తు చేసుకొని మరోమారు మైహోం సంస్థ అభాసుపాలైంది అపార్ట్ మెంట్ నిర్మాణం కోసం జూపల్లి రంజిత్ పేరిట ఆన్లైన్ ద్వారా మేళ్లచెరువు గ్రామ పంచాయతీకి దరఖాస్తు వచ్చింది.దరఖాస్తులోని అపార్ట్మెంట్ నిర్మించబోయే స్థలం,3ఎకరాల విస్తీర్ణంతో సర్వే నెంబర్ 1057వివాదాస్పద భూదాన్, ప్రభుత్వ భూముల్లో ఉంది.రిజిస్టర్ డాక్యుమెంట్ మాత్రం మైహోమ్ సంస్థ తరఫున జూపల్లి రామేశ్వర రావు పేరిట భూమి కొనుగోలు చేసినట్లు ఉంది. ఆన్లైన్ దరఖాస్తు స్వీకరించిన మేళ్లచెరువు గ్రామపంచాయతీ అధికారులు, భవననిర్మాణ అనుమతులు జారీ చేసేందుకు ప్రదేశం మీదకు వెళ్లి విచారించగా సదరు దరఖాస్తుదారుడు చూపించిన భూమిపై 3 అపార్ట్మెంట్లు నిర్మించి ఉన్నాయని కంగుతిన్న సదరు పంచాయతీ రాజ్ శాఖ అధికారులు జూపల్లి రంజిత్ పేరిట ఆన్లైన్లో వచ్చిన భవన నిర్మాణ దరఖాస్తును యధాతథంగా తిరస్కరించారు. గతంలో యూనిట్-4 కార్మికుల నివాససముదాయం, గెస్ట్ హౌజ్ విస్తరణ పేరిట సర్వేనెంబర్ 1057/ఇ25,1057/ఇ28,1057ఇ25 లో గల భూమిలో అపార్ట్ మెంట్ల నిర్మాణ అనుమతుల కోసం మైహోం సిమెంట్స్ తరఫున మేళ్లచెరువు ప్లాంట్ హెడ్ శ్రీనివాసరావు పేరిట దరఖాస్తు చేసుకోగా నిర్మాణ అనుమతులను ప్రభుత్వం తిరస్కరించింది.ఈ నిర్మాణాలు గత జనవరిలోనే చేపట్టి ఆగస్టులో అనుమతులు కోరడంతో అనుమతులు జారీ చేసేందుకు ప్రభుత్వఅధికారులు అభ్యంతరం వ్యక్తం చేశారు.నిర్మాణం పూర్తయిన భవనాలకు లేవుట్ అనుమతులు ఎలా జారీ చేయాలంటూ తలలు పట్టుకుంటున్నారు. నిర్మాణ అనుమతులు సరే, గతంలో మైహోమ్ నిర్మించిన 400ఎకరాలల్లో మొత్తం నిర్మాణాలపై విచారణకు డిమాండ్ నోటీస్ జారీ చేసేందుకు సిద్ధమయ్యారు.మైహోమ్ అందించిన అనుమతుల పత్రాలు, రికార్డులు ఆధారంగా అనుమతులు లేని నిర్మాణాలపై చర్యలు తీసుకునేందుకు అధికార యంత్రాంగం రంగం సిద్ధం చేశారు.

### అనుమతుల కోసం పెట్టిన దరఖాస్తును తిరస్కరించాం

మై హోమ్ ఇండస్ట్రీలో అపార్ట్మెంట్ నిర్మాణం పేరిట ఆన్లైన్ ద్వారా చేసుకున్న దరఖాస్తును ఆదివారమే తిరస్కరించడం జరిగిందని నిర్మాణం పూర్తయిన భవనాలకు అనుమతులు జారీ చేయడం కుదరదన్నారు పూర్తి విచారణ అనంతరం ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు చర్యలు చేపడతామన్నారు.

**- గ్రామపంచాయతీ కార్యదర్శి ఇఓ నారాయణరెడ్డి**

# జాతి సమైక్యత కోసం రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్ర

### తెల్లాపూర్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో కాట శ్రీనివాస్‌గౌడ్



వార్త మిర్రర్ అక్టోబర్ 26 పటాన్ చెరు నియోజకవర్గం : తెలంగాణ లో కొనసాగుతున్న రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్ర వచ్చే నెల రెడున పటాన్ చెరు నియోజకవర్గానికి చేరనున్న సందర్భంగా తెల్లాపూర్ మున్సిపాలిటీ నాయకులతో, కార్యకర్తలతో తెల్లాపూర్ గ్రామంలోని రవీందర్ రెడ్డి గార్డెన్స్ లో మున్సిపాలిటీ అధ్యక్షుడు పర్స శ్యామ్ రావు నిర్వహించిన సమావేశంలో ముఖ్య అతిథిగా హాజరైన పటాన్ చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి కాట శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ జాతి సమైక్యతకు చిహ్నమైన భారత్ ని ఒక్కతాటి పైకి తెచ్చి ఐక్యమత్యాన్ని చాటే లక్ష్యంతో రాహుల్ గాంధీ నడుంభిగించి జోడో యాత్రను చేపట్టారని తెలిపారు. కాంగ్రెస్ ప్రజలను చైతన్యవంతులను చేసి జోడో యాత్ర చరిత్రలో నిలిచిపోయేలా విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేసారు.ఈ కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కాట సుధా శ్రీనివాస్ గౌడ్, కౌన్సిలర్స్ పావని రవీందర్, సరిత శ్రీనివాస్ రెడ్డి, రామ్ సింగ్, నాయకులు రాజు గౌడ్, సి. ప్రభాకర్ రెడ్డి, గాండ్ల శ్రీనివాస్, తూర్పు శ్రీనివాస్, ఎల్. రవీందర్, అరుణ్ గౌడ్, నావరి శ్రీనివాస్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, వాజీద్ బాబు గౌడ్, గాండ్ల వినోద్ కుమార్, నిర్మల, మాధవ రెడ్డి, మరియు యూత్ కాంగ్రెస్ నాయకులు వినయ్ గౌడ్, మహేష్, సాయినాథ్ రెడ్డి, రాజేష్, జధవా మహేష్, శ్రీనివాస్, గొల్ల సాయి, సుధాకర్, రాము, పండు, గాంధీ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### ముదిరాజ్ ల ఆత్మీయ సమ్మేళనంలో భాగంగా మునుగోడు జెడ్పీటీసీ ముచ్చటించిన కేటీఆర్



మునుగోడు. వార్త మిర్రర్ : మునుగోడు నియోజకవర్గ ముదిరాజ్ ల ఆత్మీయ సమ్మేళనంలో భాగంగా మునుగోడు జెడ్పీటీసీ సభ్యులు నారబోయిన స్వరూపరాణి రవి ముదిరాజ్ తో ముచ్చటిస్తున్న పురపాలక మరియు ఐటి శాఖామాత్యులు కల్వకుంట్ల తారక రామారావు మునుగోడులో మనం గెలవబోతున్నాం మంచి మెజారిటీ తీసుకురావాలని వారు తెలియజేశారు.



### మునుగోడు ఉప ఎన్నికల్లో ప్రచారంలో పాలుగోన్న ఎం డి ఆర్ ఫౌండేషన్ గౌరవ సలహాదారు ప్రిత్వీరాజ్

వార్త మిర్రర్ అక్టోబర్ 26 పటాన్ చెరువు నియోజకవర్గం : మునుగోడు బై ఎలక్షన్స్ జరుగుతున్న సందర్భంగా పటాన్చేరు శాసనసభ్యులు మహిపాల్ రెడ్డిఅధ్వర్యంలో ప్రచార కార్యక్రమంలో పాల్గొని, తెరాస పార్టీ ని గెలిపిస్తే జరిగే సమగ్ర అభివృద్ధి కోసం టిఆర్ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకోవాలనిఎం డి ఆర్ ఫౌండేషన్ గౌరవ సలహాదారులు ప్రిథ్వీరాజ్ కోరారు, ఈ కార్యక్రమంలో పటాన్చేరు మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ్, కమిటీ మెంబర్ ఐలేష్, మరియు ఎం డి ఆర్ యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



### సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ గారి పోస్టల్ కవర్ ఆవిష్కరణలో గడిల శ్రీకాంత్‌గౌడ్

వార్త మిర్రర్ అక్టోబర్ 26 హైదరాబాద్ (చిక్కడపల్లి) లోని త్యాగరాయ గాన సభ భవనంలో భారత ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహించనున్న "సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్" పేరిట పోస్టల్ కవర్ ను ఆవిష్కరించే కార్యక్రమంలో పాల్గొని సభ అధ్యక్షత వహించిన పటాన్చెరు మాజీ జెడ్పిటిసి బిజెపి ఓబిసి మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడిల శ్రీకాంత్ గౌడ్ అనంతరం సభను ఉద్దేశించి ప్రసంగించారు. ముఖ్య అతిథులుగా బిజెపి జాతీయ ఓబీసీ మోర్చా అధ్యక్షుడు రాజ్యసభ సభ్యుడు డాక్టర్ కే.లక్ష్మణ్, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, భువనగిరి మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్, మరియు మాజీ శాసనసభ్యులు గౌడ సంఘం నాయకులు పాల్గొన్నారు.



### కార్తీకమాస శివదీక్ష స్వీకరించిన బీజేపీ రాష్ట్ర నాయకులు పటాన్చెరు మాజీ ఎమ్మెల్యే టి నందీశ్వర్ గౌడ్

వార్త మిర్రర్ అక్టోబర్ 26 పటాన్చెరు నియోజకవర్గం : తెలంగాణలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం చెరువుగట్టు శ్రీ జడల రామలింగేశ్వర స్వామి వారి సన్నిధిలో కార్తీకమాస శివదీక్ష స్వీకరించిన బీజేపీ రాష్ట్ర నాయకులు పటాన్చెరు మాజీ MLA టి నందీశ్వర్ గౌడ్ ఈ కార్యక్రమంలో గురుస్వామి బిజెపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




### జైకేసారం గ్రామంలో ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్

వార్త మిర్రర్ అక్టోబర్ 26 కుత్బుల్లాపూర్ నియోజకవర్గం : మునుగోడు ఉపఎన్నికల ప్రచారం లో భాగంగా ఈరోజు చౌటుప్పల్ మండలంలోని జైకేసారం గ్రామంలో మాజీ ఎమ్మెల్యే, బీజేపి స్టార్ క్యాంపెనర్ కూన శ్రీశైలం గౌడ్ ఆధ్వర్యంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు బీజేపీ అభ్యర్థి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి తరపున ఇంటింటి ప్రచారం చేపట్టారు. ప్రచారంలో బీజేపీ కి అపూర్వ స్పందన లభిస్తుందని, బీజేపీని గెలిపించుకుంటామని ప్రజలే స్వచ్ఛందంగా చెప్తున్నారని బీజేపీ నేతలు తెలిపారు.



### మునుగోడు నియోజకవర్గం కొయ్యలగూడెం ప్రచారంలో పాల్గొన్న ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు

వార్త మిర్రర్ అక్టోబర్ 25 కుత్బుల్లాపూర్ నియోజకవర్గం : మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు మునుగోడు నియోజకవర్గం కొయ్యలగూడెం గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. నేతన్నల పనితీరును పరిశీలించి ఇంటింటికి పాదయాత్రగా తిరుగుతూ కారు గుర్తుకు ఓటు వేసి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డిని గెలిపించాలని పిలుపునిచ్చారు, ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, పార్టీ కుటుంబ సభ్యులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



### చిన్నకొండూర్ గ్రామంలో వార్ వన్ సైడ్, కమలానికి జై కొడుతున్న గ్రామస్తులు మాజీ ఎమ్మెల్యే కూన శ్రీనివాస్‌గౌడ్

వార్త మిర్రర్ అక్టోబర్ 26 కుత్బుల్లాపూర్ నియోజకవర్గం : చౌటుప్పల్ మండలంలోని చిన్నకొండూర్ గ్రామంలో బీజేపీ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా నాయకులు, ఆ గ్రామ ఇంచార్జ్ కూన శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో గడప గడపకు బీజేపీ ప్రచారం కోమటి రెడ్డి రాజగోపాల్ రెడ్డి గెలుపే లక్ష్యంగా గత కొన్ని రోజులుగా చిన్నకొండూర్ గ్రామంలోనే తిష్ట వేసి, ముమ్మర ప్రచారం చేస్తున్న కూన శ్రీనివాస్ గౌడ్ చిన్నకొండూర్ గ్రామంలో బీజేపీ కి భారీ మెజారిటీ ఖాయం అంటున్న గ్రామస్తులు ఇప్పటికే టీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలనుండి కూన శ్రీనివాస్ గౌడ్ సమక్షంలో బీజేపీ లో చేరిన నాయకులు.



## బీజేపీకి కేసిఆర్ భయం పట్టుకుంది

### మంత్రి పువ్వాడ అజయ్ కుమార్.. ప్రగతికే ప్రజలు పట్టం కట్టాలి: మంత్రి

మునుగోడు. వార్త మిర్రర్ : రాజకీయ ప్రయోజనాల కోసమే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి, మునుగోడుకు ఉప ఎన్నిక తీసుకొచ్చారని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ పేర్కొన్నారు. మునుగోడులో బీజేపీ గెలవదు అని తేల్చిచెప్పారు. కేంద్రంలో మోదీ ఇమేజ్ కూడా రోజురోజుకు తగ్గుతుందన్నారు. బుధవారం మునుగోడు ఉప ఎన్నిక నేపథ్యంలో ఇతర పార్టీలకు చెందిన కార్యకర్తలు, నాయకులు మంత్రి పువ్వాడ సారథ్యంలో తెరాస పార్టీలో చేరారు. అనంతరం పార్టీ ముఖ్య నేతలతో మంత్రి సమావేశమయ్యారు.తెలంగాణకు కేసీఆర్‌ను పరిమితం చేసేలా కుట్రలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. పక్క రాష్ట్రాల రైతులు తమ గ్రామాలను తెలంగాణలో కలపాలని కోరుతున్నారు అని గుజరాత్‌లో మోటార్లకు మీటర్లు పెట్టారని గత ప్రభుత్వాలు మునుగోడు ఫ్లోరోసిస్ సమస్యకు పరిష్కారం చూపలేదని ఆరేండ్లలో తెలంగాణ ప్రభుత్వం మిషన్ భగీరథతో ఫ్లోరోసిస్‌కు చెక్ పెట్టిందన్నారు.నల్గొండ కాంగ్రెస్ నేతలు ఎదిగారు తప్ప అక్కడి సమస్యలు మాత్రం తీర్చలేదని వ్యక్తుల ప్రాబల్యంతోనే గత ఉప ఎన్నికల్లో గెలిచారు తప్ప బీజేపీతో కాదన్నారు. కాంగ్రెస్‌ను దెబ్బకొట్టి ఆ స్థానంలోకి రావాలని బీజేపీ ప్రయత్నిస్తోంది అని ఒక పార్టీలో ఉండి ఇంకో పార్టీతో టచ్‌లో ఉన్నానని చెప్పటం దిగజారుడుతనమని మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ నిప్పులు చెరిగారు.ఒక వ్యక్తిని కొనటానికి మోదీ రూ. 18 వేల కోట్ల కాంట్రాక్ట్ ఇచ్చారని రూ. 18 వేల కోట్ల కాంట్రాక్ట్ వచ్చిన తర్వాత రాజగోపాల్ రెడ్డి బలమైన అభ్యర్థేనని ప్రజల్లో మాత్రం బలహీన అభ్యర్థి అని విమర్శించారు. మునుగోడులో ఉన్న సమస్యలు తీర్చింది కేసీఆర్ మాత్రమే అని స్పష్టం చేశారు. రాజగోపాల్ రెడ్డికి అవగాహన లేక మాట్లాడుతున్నాడు అని ఎవరైనా పార్టీలో చేరతామని వస్తే ఆహ్వానించాల్సిందే అని చెప్పారు. దేశంలో మనువాదం తీసుకొచ్చి ప్రజల్లో వైషమ్యాలు రెచ్చగొట్టేందుకు బీజేపీ యత్నిస్తుందన్నారు.

## రేవంత్‌రెడ్డి ఒంటరి కాదు
## మేము అందరం అండగా ఉంటాం..
## టీపీసీసీ నేత జువ్వాడి కృష్ణ రావు



వార్త మిర్రర్ ప్రతినిధి, కోరుట్ల 26 : టీపీసీసీ నేత జువ్వాడి కృష్ణ రావు,మాట్లాడుతూ టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి ఒంటరి కాదు వారికి అండగా మేము అందరం వున్నాం. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు. కాంగ్రెస్ పార్టీ అభిమానులు అందరు మీ వెంటే వున్నారు అని టీపీసీసీ నేత జువ్వాడి కృష్ణ రావు అన్నారు.మునుగోడు లో ఎవరు ఎన్ని కుట్రలు చేసిన కాంగ్రెస్ గెలుపు ఖాయమని అన్నారు.రేవంత్ రెడ్డి, మీరు అధైర్య పడవద్దు అని రాజశేఖర్ రెడ్డి, ముఖ్యమంత్రి కాకముందు ఇలాంటి ఇబ్బందులు ఎదురుకొని నిలబడి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి తీసుకవచ్చారు అని మీరు కూడా అధైర్య పడవద్దు అని మీకు అండగా మేము మా కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అందరం మీ వెంట వుంటాం అని టీపీసీసీ నేత జువ్వాడి కృష్ణ రావు అన్నారు..

## రాయగిరిలో గొర్రెలు అపహరణ

భువనగిరి,అక్టోబర్26 వార్త మిర్రర్ : భువనగిరి మున్సిపల్ పరిధి రాయగిరిలో మంగళవారం అపహరణకు గురి అయ్యాయి, రాయగిరి కి చెందిన మల్లె బోయిన ఐలయ్య S/o మల్లయ్య గొర్రెల మంద నుండి 60 గొర్రెలు దొంగలు ఎత్తుకెళ్లారు వాటి విలువ సుమారు 4.00000 లక్షల రూపాయలు ఉంటుందని ఐలయ్య చెప్పారు భువనగిరి రూరల్ పోలీసులుకేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు ప్రభుత్వం రైతును ఆదుకోవాలని యువజన సంఘాల సమితి జిల్లా కార్యదర్శి దాసరి శ్రీనివాస్ , మేకల బాల్ నరసింహ యాదవ్ ప్రభుత్వాన్ని కోరారు.



## పార్కును సందర్శించిన కౌన్సిలర్

భువనగిరి,అక్టోబర్26 వార్త మిర్రర్ భువనగిరి పట్టణంలో 8వ వార్డ్ లో మున్సిపల్ చైర్మన్ ఎనబోయిన ఆంజనేయులు ఆధ్వర్యంలో పార్కును సందర్శించిన ఎనిమిదో వార్డ్ కౌన్సిలర్ పంగ రెక్క స్వామి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్కులో చెట్లు నాటి ఎప్పటికప్పుడు పిచ్చి మొక్కలు తీపిస్తున్న వార్డ్ ప్రజలకు తెలియజేశారు. ఈ కార్యక్రమం ఇట్టబోయిన సబిత గోపాల్, మున్సిపల్ మహ్నో శ్యామల, మున్సిపల్ సి.ఓ సువర్ణ, తదితరులు పాల్గొన్నారు.

## బీబీనగర్ లో భారీ అగ్నిప్రమాదం



భువనగిరి అక్టోబర్26 వార్త మిర్రర్ బీబీనగర్ మండల పరిధిలోని కొండమడుగు మెట్టు వద్ద గల చందక్ రసాయనం పరిశ్రమలో, బుధవారం ఉదయం అగ్ని ప్రమాదం సంభవించింది, పరిశ్రమ సిబ్బంది ఫైర్ స్టేషన్ కు సమాచారం అందించడంతో, సకాలంలో ఫైర్ సిబ్బంది స్పందించడంతో, ఎలాంటి ప్రాణి నష్టం జరగకపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు, రసానికి పరిశ్రమలపై చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు అధికారులతో వాగ్వివాదానికి దిగారు.



## నూతనంగా నిర్మిస్తున్న వెజ్ - నాన్ వెజ్ మార్కెట్ పనులను పరిశీలించిన చైర్పర్సన్

వార్త మిర్రర్ ప్రతినిధి కోరుట్ల 26 : కోరుట్ల పట్టణం లో గల వ్యవసాయ మార్కెట్ నందు పబ్లిక్ హెల్త్ డిపార్ట్మెంట్ వారిచే నూతనంగా నిర్మిస్తున్న వెజ్ – నాన్ వెజ్ మార్కెట్ యొక్క పనులను చైర్పర్సన్ అన్నం లావణ్య, స్వయంగా వెళ్లి పరిశీలించి పనుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. అలాగే నాణ్యత తో కూడిన పనులు చేపట్టి తొందరగా పూర్తి చెయ్యాలని ఆదేశించారు. చైర్ పర్సన్ అన్నం లావణ్య , కమీషనర్ ఎండీ అయాజ్, వైస్ చైర్మన్ గడ్డమిది పవన్, డి వై ఈ ఈ అభినయ్, ఏ ఈ లక్ష్మి ,కౌన్సిలర్స్ గందం గంగాధర్, సాబీర్ అలి, రేష్మ రఫీ, మరియు ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## పద్మశాలీలకు బహిరంగ క్షమాపణ చెప్పాలి: సంగిశెట్టి ధనుంజయ్



రంగారెడ్డి జిల్లా. హస్తినాపురం వార్త మిర్రర్ అక్టోబర్ 26 : మునుగోడు ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా వరంగల్ తూర్పు జిల్లా ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ మన పద్మశాలీయుల కుల దైవం కన్నా ఎక్కువగా పూజించే చేనేత మగ్గంపై కాలు పెట్టి కూర్చోవడాన్ని నందనవనం కాలనీ పద్మశాలి సంఘం అధ్యక్షులు సంగిశెట్టి ధనుంజయ్ తీవ్రంగా ఖండిస్తున్నమనారు చేనేత కార్మికుల, పద్మశాలీయుల ఆత్మాభిమానాన్ని కించపరిచే విధంగా వ్యవహరించి నందుకుగాను వెంటనే పద్మశాలి సమాజానికి బహిరంగ క్షమాపణ చెప్పాలని మా పద్మశాలి సంఘం తరఫున డిమాండ్ చేస్తున్నాము.

# మృతుల కుటుంబాలకి జర్పుల రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ ఆర్థికసాయం

## జడ్పీటిసి జర్పుల దశరథ్ నాయక్



కడ్తాల్ వార్త మిర్రర్ న్యూస్ అక్టోబర్ 26 : రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం కడ్తాల్ మండలంలోని వివిధ గ్రామాలలో పలు కారణాతో మృతి చెందిన మృతుల కుటుంబాలకు జర్పుల రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఒక్క కుటుంబానికి 5000/ రూపాయల చొప్పున ముగ్గురికి కుటుంబాలకు 15000/ వేల రూపాయలు ఆర్థిక సాయం అందించారు ముద్విన్ గ్రామానికి చెందిన బెల్లంకొండ రామస్వామి సరికొండ గ్రామానికి చెందిన చాకలి నారయ్య మర్రిపల్లి గ్రామానికి చెందిన ఏదుల కృష్ణమ్మ. గత రెండు, మూడు రోజుల క్రితం వివిధ కారణాల చేత చనిపోయిన వారి కుటుంబాలను గ్రామీణాభివృద్ధి స్టాండింగ్ కమిటీ జిల్లా సభ్యులు, కడ్తాల్ జెడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్ స్థానిక నాయకులతో కలిసి వారి కుటుంబాలను పరామర్శించి, ఒక్కో కుటుంబానికి 5000/ చొప్పున మూడు కుటుంబాలకు 15000/ రూపాయల ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు భారతమ్మ నరసింహ గౌడ్, యాదయ్య, భాగ్యమ్మ జంగయ్య గౌడ్, రైతు కోఆర్డినేటర్ వీరయ్య, డైరెక్టర్ వెంకటయ్య, వెంకట్ రెడ్డి రైతు సమితి అధ్యక్షులు జంగయ్య, ఉప సర్పంచ్ నరసింహ, వార్డు సభ్యులు యాదమ్మ, నరసింహ గౌడ్, గ్రామ కమిటీ అధ్యక్షుడు జంగయ్య, కృష్ణారెడ్డి, నాయకులు సాబేర్, దశరథ్, సత్యం, శ్రీను యాదవ్, లక్ష్మయ్య, రాములు, శ్రీశైలం యాదవ్, సాయిలు, కుమార్, రమేష్, రాజేష్, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు

# పోలీస్ ప్రిలిమినరీ పరీక్షలో ఉత్తీర్ణులైన అభ్యర్థులకు మెటీరియల్ అందించిన ఐక్యత ఫౌండేషన్

## చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి
## ఎస్ క్యూట్ నెంబర్ సుంకిరెడ్డి వరప్రసాద్ రెడ్డి



వెల్దండ వార్త మిర్రర్ న్యూస్ అక్టోబర్ 26 : నాగర్ కర్నూల్ జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం వెల్దండ మండలం పలుకుతాండాలో పోలీస్ ఎగ్జామ్లో ఉత్తీర్ణైన అభ్యర్థులకు మెటీరియల్ అందజేసిన ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ మన ప్రాంత నిరుద్యోగ యువకులు ఉపాధి అవకాశాలు కల్పించుకొని అన్నిరంగాలలో రాణించాలి నిత్యం పేద ప్రజల అభివృద్ధి శ్రేయస్సుకోసం ఐక్యతా ఫౌండేషన్ చైర్మన్ ఎన్నారై సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి ఆలోచిస్తున్నారు మన ప్రాంత విద్యార్థులకు ఆర్థిక చేయూత భరోసానిచ్చి ఉన్నతస్థాయిలో నిలపాలన్నది వారి ఆశయం ఐక్యత ఫౌండేషన్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ వరప్రసాద్ రెడ్డి అన్నారు మన ప్రాంత నిరుద్యోగ యువతీ యువకులు ఉపాధి అవకాశాలను కల్పించుకొని అన్ని రంగాల్లో రాణించాలని ఐక్యతా పౌండేషన్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ వరప్రసాద్ రెడ్డి అన్నారు వెల్దండ మండల పరిధిలోని పలుగు తాండా చౌదరిపలి గ్రామాలకు చెందిన యువతీ యువకులు పోలీస్ ప్రిలిమినరీ పరీక్షలో ఉత్తీర్ణులైన అభ్యర్థులకు ఇబ్బందులు పడకూడదనే ఉద్దేశ్యంతో ఐక్యతా ఫౌండేషన్ చైర్మన్ ఎన్నారై సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి సమకూర్చిన అన్ని రకాల మెటీరియల్ ను బుధవారం చైర్మన్ రాఘవేందర్ రెడ్డి ఆదేశానుసారం ఐక్యతా ఫౌండేషన్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ వరప్రసాద్ రెడ్డి అభ్యర్థులకు దేహదారుఢ్య పరీక్షలు మెయిన్స్ పరీక్ష అభ్యర్థులకు ట్రాక్స్ షూస స్టడీ మెటీరియల్ ను ఇరవై నాలుగు మంది అభ్యర్థులకు అందించారు ఈ సందర్భంగా వర ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ మన నియోజకవర్గం అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలన్నదే ఐక్యతా ఫౌండేషన్ చైర్మన్ ఎన్నారై సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి ఆశయమని ఆశయ సాధన కోసం అమెరికాలో ఉన్నత స్థానంలో ఉండి కూడా అక్కడి అమెరికా పౌరసత్వంని వదలుకొని తన మాతృభూమి అభివృద్ధి కోసం ముందుకొచ్చిన గొప్ప మనసున మహా రాజు మన రాఘవేందర్ రెడ్డి మనం అందరం కష్టపడి ఆయన ఆశయాల అనుగుణంగా ముందుకు తీసుకెళ్తామని అన్నారు ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ మోతీలాల్ నాయక్ సర్పంచ్ బిక్య నాయక్, ధర్మ నాయక్ వార్డ్ మెంబెర్ వెంకటయ్య, నాయకులు గోపాల్, పంతు,కేశ్య సరియా,ఫౌండేషన్ సభ్యులు రమేశ్ నాయక్ గోపాల్ కొండలు జగన్ చంద్రశేఖర్ రాహుల్ తో పాటు తదితరులున్నారు

# రైతన్నలారా దళారులను నమ్మి మోసపోవద్దు

## ఆమనగల్ మార్కెట్ యార్డ్ చైర్మన్ నాలాపురం శ్రీనివాస్‌రెడ్డి



అమనగల్ వార్త మిర్రర్ న్యూస్ అక్టోబర్ 26 : రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం ఆమనగల్ మున్సిపాలిటీ పరిధిలో ప్రెస్ మీట్ లో మాట్లాడుతున్న నాలాపురం శ్రీనివాస్ రెడ్డి రైతుల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం రైతులకు పెద్దపీట వేయడం జరుగుతుంది. రైతులు దళారులను నమ్మి మోసపోకుండా ప్రభుత్వ ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలో పంట ఉత్పత్తులను విక్రయించి మద్దతు ధర పొందాలి, వానకాలం పంట ఉత్పత్తులను రైతులకు విక్రయానికి వీలుగా ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తుంది ,పత్తి కింటాలుకు 6390, వరి క్వింటాలుకు ఏ గ్రేట్ రకం 2060, బి గ్రేడ్ 2040 ,కంది క్వింటాలుకు 6600 ,మొక్కజొన్న క్వింటాలుకు 1962 ,పెసర్లు క్వింటాలుకు 7755 ,వేరుశెనగ కింటాలుకు 5850 ,మద్దతు ధర నిర్వహించడం జరిగింది. ఆమనగల్లు మార్కెట్ యార్డులో త్వరలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరుగుతుంది ,పత్తి రైతులు క్వింటాలుకు 6390 రూపాయలు ప్రభుత్వం ధర కేటాయించింది ఈదర కన్నా ఎక్కువ ఎక్కడైనా మిల్లర్స్ కొనుగోలు చేస్తే రైతులు అమ్ముకోవాల్సిందిగా విజ్ఞప్తి చేస్తున్నాము ఆకుతోటపల్లి పోలేపల్లి తలకొండపల్లి కేంద్రాలలో సిసిఐ ద్వారా పత్తి కొనుగోలు ఏర్పాటు చేయడం జరుగుతుంది

# ప్రధానమంత్రి నరేంద్ర మోడి కి పోస్ట్ కార్డ్ రాసిన టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు డాక్టర్ కల్వకుంట్ల సంజయ్

## చేనేత ఉత్పత్తులపై జీఎస్టీ రద్దు చేయాలని డిమాండ్



వార్త మిర్రర్ ప్రతినిధి, కోరుట్ల 26 : తెలంగాణ రాష్ట్రంలోని చేనేత కార్మికుల సమస్యలను ప్రధానమంత్రి దృష్టికి తీసుకొచ్చేందుకు లక్షలాదిగా ఉత్తరాలు రాయాలని పిలుపునిచ్చిన మంత్రి కేటీఆర్ ఆదేశాల మేరకు ఈరోజు కోరుట్ల ఎమ్మెల్యే,క్యాంపు కార్యాలయంలో ప్రధాని నరేంద్ర మోడీకి ఒక పోస్ట్ కార్డులను రాశారు. చేనేత కార్మికులకు సంబంధించిన పలు సమస్యలను తన పోస్ట్ కార్డులో పలు అంశాలను ప్రస్తావించారు ప్రధానంగా చేనేత వస్త్రాలు, చేనేత ఉత్పత్తులపై ఉన్న ఐదు శాతం జీఎస్టీని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. తన స్వహస్తాలతో రాసిన ఈ పోస్ట్ కార్డును ప్రధానమంత్రి కార్యాలయానికి పంపనున్నట్లు డాక్టర్ కల్వకుంట్ల సంజయ్, తెలిపారు.ఈ సందర్భంగా చేనేత కార్మికులకు సంబంధించిన పలు అంశాలను ఒక ప్రకటనలో విడుదల చేశారు. ఇప్పటికే చేనేత కార్మికులకు సంబంధించిన సమస్యలను అనేక సందర్భాల్లో వివిధ వేదికల ద్వారా కేంద్ర ప్రభుత్వం దృష్టికి సీఎం కేసీఆర్, తీసుకువెళ్లారని, వాటిపై కేంద్రం నుంచి సానుకూల స్పందన రాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. చేనేత సమస్యలపై ముఖ్యమంత్రి కేసీఆర్ తో పాటు తాను పలుమార్లు ప్రధానమంత్రికి ఉత్తరాలు రాసిన విషయాలను ఈ సందర్భంగా సంజయ్, ప్రస్తావించారు. చేనేత కార్మికులకు సంబంధించిన సంక్షేమ కార్యక్రమాలన్నింటినీ రద్దు చేసిన కేంద్ర ప్రభుత్వం, అవి చాలవన్నట్లు దేశ చరిత్రలో ఎప్పుడూ లేని విధంగా చేనేత ఉత్పత్తులపై పన్ను వేసిందని విమర్శించారు.దేశ స్వాతంత్ర్య సంగ్రామంలో అత్యంత కీలక ఉద్యమ సాధనంగా జాతిని ఏకతాటిపై నడిపించిన చేనేత వస్త్రాలపైన పన్ను వేసిన తొలి ప్రధాని మోడీనే అన్నారు. ఒకవైపు స్వదేశీ మంత్రం, ఆత్మనిర్భర్ భారత్, గాంధీ మహాత్ముని సూత్రాలను వల్లే వేసే కేంద్ర ప్రభుత్వం.తన విధానాల్లో మాత్రం ఆ స్ఫూర్తికి తూట్లు పొడిచేలా వ్యవహరిస్తుందన్నారు. ఇప్పటికైనా దేశంలో వ్యవసాయ రంగం తర్వాత అత్యధిక మందికి ఉపాధి కల్పిస్తున్న టెక్స్‌టైల్ రంగంలో కీలకమైన నేత కార్మికులను మానవీయ దృక్పథంతో దేశ సాంస్కృతిక వారసత్వాన్ని నిలబెట్టే ఒక సాంస్కృతి సారథులుగా పరిగణించి చేనేతపైన వెంటనే పన్నును రద్దు చేయాలని టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ కోరారు.



## పీఏసీఏస్ చైర్మన్, పీసీసీ మెంబర్ డాక్టర్ దూదిపాల వేణుధర్‌రెడ్డికి పితృవియోగం

కొండ మల్లేపల్లి అక్టోబర్ 26 వార్త మిర్రర్::::కొండమల్లేపల్లి పీఏసీఏస్ చైర్మన్, పీసీసీ మెంబర్ డాక్టర్"దూదిపాల వేణుధర్ రెడ్డి కి పితృవియోగం. కొండమల్లేపల్లి మండలం చింతకుంట్ల గ్రామంలో బుదవారం నాడు సాయంత్రం దూదిపాల రుక్మిణమ్మ మరణంచినారు. కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎమ్మెల్యే సీతక్క ఆమె పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు తిప్పర్తి రుక్మారెడ్డి, చిన్నా అడిశర్లపల్లి సర్పంచ్ గడ్డం శ్రీరాములు, కొల్ ముంతల్ పహాడ్ సర్పంచ్ రవి నాయక్, యన్ ఎస్ యు ఐ జాతీయ సోషల్ మీడియా కోఆర్డినేటర్ పానుగంటి శ్రీకాంత్, సయ్యద్ మొయిన్ పాషా, అంబేద్కర్ నివాళి అర్పించారు



## అనారోగ్యంతో బాధపడుతున్న వృద్ధురాలికి అండగా ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి

కల్వకుర్తి వార్త మిర్రర్ న్యూస్ అక్టోబర్ 26 : నాగర్ కర్నూల్ జిల్లా కల్వకుర్తి మండలం ముకురాల గ్రామానికి చెందిన కురువమ్మ గత కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకొని 5 వేల రూపాయలను అందజేసిన ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి.ఈ కార్యక్రమంలో ఐక్యత ఫౌండేషన్ తరపున అనేక సేవా కార్యక్రమాలు చేపడుతున్నట్లు ఐక్యత ఫౌండేషన్ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నరేందర్ రెడ్డి,ప్రతాపరెడ్డి వార్డు సభ్యులు మల్లేష్,శ్రీను,ఫౌండేషన్ సభ్యులు శ్రీపతి రాజు,ఆవ గణేష్,హసన్, తాండ్ర శేఖర్,పాలాది శివకృష్ణ పాల్గొన్నారు

Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-5-565, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035 T.S. Owned by Makam Gangadhar and Printed at MGR Publications, H.No. 11-5-565, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035, Editor : B. Sridhar Yadav + 918121529009, RNI.No. APTEL/2013/51038